

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 282 ఆదివారం 11 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

- చేసిన నేరాలకు మూల్యం చెల్లించాల్సిందే'
- చెన్నైలో జరిగిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది



గెలిస్తే నిజాయతీ ఓడితే అవకతవకలా

- ఈసీకి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌ల బహిరంగ లేఖ
- భారత ఎన్నికల సంఘానికి, సర్ ప్రక్రియకు మద్దతుగా 124 మంది సభ్యుల మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల
- ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదు

నవంబర్ 15 నాటికి
ఎన్నికలు పూర్తి



- అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు
- గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు
- నవంబర్15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.
- కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు

అమరావతి

స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు. గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు. నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కూటమి పార్టీల సమన్వయం వరకు ఎన్నికల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొంటూనే నియోజకవర్గాల అభివృద్ధికి నిధుల విడుదలపైనా కీలక ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సన్నద్ధత, - మిగతా3లో



పార్టీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ
కవచంలా నిలవాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయి
- పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలి
- రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదు
- 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచింది
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

- దిల్లీలో ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి
- నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



అక్టోబర్ 2028 నాటికి
రాజధాని పూర్తి చేయడమే లక్ష్యం



- ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం
- అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
- ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి కేసు నమోదు చేసిన ఎన్ఐఏ

- విమానం గాల్లో ఉండగానే కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది.
- ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది.

ప్రకృతి సేద్యంలో దేశంలోనే
ఏపీ అగ్రస్థానం

- ప్రకృతి సేద్యంలో ఏపీ నంబర్ 1, 25 లక్షల మంది రైతులు లక్ష్యం: సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను భాగస్వాములను చేయడమే లక్ష్యం
- రసాయనాలతో పోలిస్తే ప్రకృతి సాగుతో 47 శాతం పెరిగిన రైతుల ఆదాయం
- రసాయన ఎరువుల వాడకం తగ్గించినందుకు కేంద్రం నుంచి రూ.218 కోట్ల ప్రోత్సాహకాలు
- జీవామృతం తయారీ కోసం రాష్ట్రంలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని వెల్లడి



అమరావతి

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎంకేఎస్‌వై)పై ఆయన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, రైతులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2016లో కేవలం 40 వేల మంది రైతులతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 17.73 లక్షల మందికి చేరిందన్నారు. కొందరు గతంలో ఇది విజయవంతం కాదని దుష్ప్రచారం చేసినా, రైతులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. రసాయన ఎరువులతో భూసారం క్షీణించి, సాగు ఖర్చులు పెరిగి రైతులకు భారం అవుతోందన్నారు. కానీ ప్రకృతి సేద్యం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు. "రసాయన ఎరువులతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సగటున 47 శాతం మేర ఆదాయం పెరిగింది. పత్తి పంటలో 96 శాతం, కందుల్లో 87 శాతం నికర ఆదాయం లభించింది. తీవ్రమైన కరవు పరిస్థితులను సైతం తట్టుకుని ఈ విధానంలో మంచి దిగుబడులు వస్తున్నాయి," అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి - మిగతా3లో

పాకిస్థాన్‌లో మరో దారుణం..

- క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన



నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి

-మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్లు, రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని సూచించారు. ఈ ఎన్నికల ద్వారా కొత్త నాయకత్వం తెరపైకి వస్తుందని స్పష్టం చేశారు. కూటమిలోని మూడు పార్టీల మధ్య సమన్వయమే ఎన్నికల్లో కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మంత్రులు పరస్పరం సంప్రదింపులు జరుపుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని తేల్చిచెప్పారు. ఏ ఒక్క స్థానాన్ని కోల్పోవడానికి వీల్లేదని, అన్ని స్థానాల్లోనూ విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు.

పార్టీ పరంగా సాధ్యమైనంత ఎక్కువ రిజర్వేషన్లు

బీసీ రిజర్వేషన్ల అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికలోని వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా వైఎస్సార్సీపీ అడ్డంకులు సృష్టిస్తోందని చంద్రబాబు విమర్శించారు. గతంలో బీసీలకు అమలైన 34 శాతం రిజర్వేషన్లను జగన్ ప్రభుత్వం తగ్గించిందని, హైకోర్టు కొట్టివేసిన జీవోలపై సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తుంటే వైఎస్సార్సీపీ కోర్టును ఆశ్రయించిందని ఆక్షేపించారు. వైఎస్సార్సీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించకుండా ఉంటే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేవని వ్యాఖ్యానించారు.

బీసీలకు పార్టీల పరంగా సాధ్యమైనంత ఎక్కువ రిజర్వేషన్లు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఎస్ఐఆర్ తర్వాత వెలువడే ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలని జగన్ కోర్టును ఆశ్రయించడంపై సీఎం విమర్శలు చేశారు. ఓటమి భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా పరిషత్‌ల సంఖ్య పెరిగినందున జడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కొత్త రోస్టర్ రూపొందించాల్సిన అవసరం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం

ఎల్‌నినో పరిస్థితులపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం ఉన్నప్పటికీ గత ఏడాది నీటిని నిల్వ చేసుకోవడం వల్ల ఈ ఏడాది కొంతవరకు ఇబ్బందుల నుంచి బయటపడగలిగామని వివరించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. పాలనలో మంత్రులు మరింత చురుగ్గా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రేక్షకుల్లా ఉండిపోకుండా కొత్త విషయాలు నేర్చుకుంటూ పాలనా వ్యవహారాలపై పట్టు పెంచుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖల మంత్రులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని సాధించాలని ఆదేశించారు. కేంద్రంతో సమన్వయం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన వనరులను సమీకరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద ఒక్కో నియోజకవర్గానికి కోటి రూపాయల చొప్పున నిధులు విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సోమ, మంగళవారాల్లో ఈ నిధులను విడుదల చేస్తామని తెలిపారు. దీంతో స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులోకి రానున్నాయి.

ప్రకృతి సేద్యంలో దేశంలోనే ఏపీ అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో గుజరాత్ కంటే ఏపీ ముందంజలో ఉందని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రశంసించారని గుర్తుచేశారు. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం 2.28 శాతం తగ్గిందని, దీనికి గాను కేంద్రం నుంచి రావాల్సిన రూ.218 కోట్ల ప్రోత్సాహకాల కోసం ఇప్పటికే లేఖ రాశామని చంద్రబాబు వెల్లడించారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అనంతపురం జిల్లాలో 10 లక్షల పంట కుంటలు, చెక్ డ్యామ్‌లు తవ్వించామని, నదుల అనుసంధానంతో వర్షాభావ పరిస్థితులను కూడా అధిగమించవచ్చని అన్నారు. కషాయం, జీవామృతం తయారీకి అవసరమైన దేశీయ ఆవుల కోసం మరిన్ని గోకులాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న రైతులే తనకు అసలైన స్ఫూర్తి అని, వారి కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అక్టోబర్ 2028 నాటికి

రాజధాని పూర్తి చేయడమే లక్ష్యం

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2028 అక్టోబరు నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈరోజు ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించి, ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత నెలలో వర్షాల కారణంగా పనులకు కొంత ఆటంకం కలిగిందని, ఇప్పుడు పనులు తిరిగి వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఐకానిక్ టవర్ల నిర్మాణంలో మొదటి డయాగ్రిడ్ పూర్తయిందని, ప్రతి రెండు నెలలకు 6 అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించామని వివరించారు. ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు ఫౌండేషన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని, నవంబర్ 11 తర్వాత వాటి ప్రారంభోత్సవాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నామని తెలిపారు. రాజధాని నిర్మాణంపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణ మండిపడ్డారు. విమర్శలు చేసేవారు అమరావతికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 35 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రతి నిర్మాణ సంస్థకు స్పష్టమైన టార్గెట్లు విధించామని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ కోసం ల్యాండ్ పూలింగ్ చాలా వరకు పూర్తయిందని, డిసెంబర్ నాటికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించి సింగపూర్ మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందని వెల్లడించారు.

పార్టీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి

తాడేపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా, అవసరమైనప్పుడు న్యాయపరమైన ఆయుధంలా నిలవాలని వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పూడి శ్రీహరి, లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయని, పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచిందని అభినందించారు.



ఎస్ఐఆర్ పూర్తయ్యేలోపే ఎన్నికలకు ఎందుకు తొందర?

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో చనిపోయినవారి, డూప్లికేట్, అనర్హ ఓట్లు తొలగిస్తున్న పరిస్థితుల్లో, కొత్త ఓటర్ల జాబితా అందుబాటులోకి రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తొందరపడుతోందని సజ్జల అన్నారు. ఎస్ఐఆర్ ఫైనల్ జాబితా త్వరలోనే రావాల్సి ఉన్నప్పుడు, దానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారిని జాబితాలో చేర్చకుండా ఎన్నికలు నిర్వహిస్తే వారి రాజ్యాంగబద్ధ హక్కు దెబ్బతింటుందని అన్నారు.

బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టకుండా శాతం నిర్ణయించడం ఏ ప్రాతిపదికన జరిగిందో వెల్లడించాలని సజ్జల డిమాండ్ చేశారు. కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆధారాలు వెల్లడించాలని అన్నారు.

నామినేషన్ దశ నుంచే అప్రమత్తంగా ఉండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు పోరాటం నామినేషన్ దశ నుంచే ప్రారంభమవుతుందని సజ్జల అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓసీలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా అభ్యర్థులకు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని, అందువల్ల ముందుగానే అన్ని డాక్యుమెంట్లు సిద్ధం చేయించాలని సూచించారు. రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత నామినేషన్లకు చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున, అభ్యర్థులు, ప్రత్యామ్నాయ అభ్యర్థులు, అవసరమైన లీగల్ టీమ్‌లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చెప్పారు.

గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్ నెట్‌వర్క్

ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే న్యాయవాదులను మ్యాపింగ్ చేసి, వారి కాంటాక్ట్ వివరాలను కంప్యూటరైజ్ చేయాలని సజ్జల సూచించారు. గ్రామ స్థాయి అభ్యర్థికి కూడా తనకు అవసరమైనప్పుడు ఏ న్యాయవాదిని సంప్రదించాలో ముందుగానే తెలిసేలా వ్యవస్థ ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో లీగల్ వార్‌రూమ్, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు, రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం చేరి, అవసరమైతే స్టేట్ ఎలక్షన్ కమిషన్, కోర్టులను ఆశ్రయించేలా వ్యవస్థ పనిచేయాలని చెప్పారు. సెన్సిటివ్ ప్రాంతాలు, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగానే గుర్తించి, అక్కడి పరిస్థితులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

స్థానిక యుద్ధానికి సిద్ధం కండి... కార్యకర్త జోలికి ఎవరైనా వస్తే...

ప్రతి అక్రమాన్ని రికార్డు చేయాలి

ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులు లేదా ఇతరులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని ఆధారాలతో సహా చేయాలని సజ్జల చెప్పారు. ప్రతి ఫిర్యాదు, ప్రతి ఘటన, ప్రతి అధికారిపై వచ్చిన ఆరోపణను డిజిటల్‌గా రికార్డు చేసి, అవసరమైతే లీగల్ చర్యలకు ఉపయోగించాలన్నారు. ఫీల్డ్ స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియా, లీగల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా నిలిచింది: పొన్నవోలు

వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండున్నరేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న కేసులు, అరెస్టులు, వేధింపుల సమయంలో లీగల్ సెల్ వారికి భరోసాగా నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆయన, పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టిన సందర్భాల్లో లీగల్ సెల్ వీధుల్లోనూ, కోర్టుల్లోనూ పోరాడిందన్నారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేస్తున్న ప్రతి న్యాయవాదిని భవిష్యత్తులో పార్టీ గుర్తిస్తుందని, వారికి తగిన గౌరవం లభించేలా చూడాలని కోరారు.

అభ్యర్థులకు న్యాయవాదులు వెన్నుముకగా నిలవాలి: చెవిరెడ్డి

వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి లీగల్ సెల్ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. కొత్తగా పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండకపోవచ్చని, అందువల్ల న్యాయవాదులు వారికి ప్రతి దశలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

నామినేషన్ పత్రాలు నింపడం నుంచి దాఖలు చేయడం వరకు, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర అవసరమైన పత్రాలు పొందడం వరకు లీగల్ సెల్ పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఏ అభ్యర్థి నామినేషన్ కూడా సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురికాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నామినేషన్‌కు సమర్పించిన పత్రాలన్నింటినీ స్కాన్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు డిజిటల్ రూపంలో కూడా పంపితే, తర్వాత పత్రాలు లేవని చెప్పి తిరస్కరించే పరిస్థితుల్లో ఆధారంగా ఉపయోగపడుతుందని సూచించారు. నామినేషన్ తిరస్కరణ జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించి అవసరమైతే కోర్టును ఆశ్రయించాలని చెప్పారు.

ప్రతి నియోజకవర్గంలో న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అభ్యర్థులకు కేసులు, అరెస్టులతో భయపెట్టే ప్రయత్నాలు జరిగినా వారికి ధైర్యం చెప్పి, చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత లీగల్ సెల్‌పై ఉందన్నారు. తాను కూడా అనేక కేసులు, జైలు జీవితం ఎదుర్కొన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, కష్టాలను భయపడకుండా గట్టిగా నిలబడటం ద్వారానే రాజకీయంగా ఎదగగలమని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే నాయకులే భవిష్యత్తులో మరింత ఉన్నత బాధ్యతలకు ఎదగగలరని అన్నారు. అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా దాఖలు కావడం నుంచి వారి గెలుపు వరకు న్యాయవాదులు వెన్నుముకగా నిలవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో లీగల్ సెల్ ప్రధాన పాత్ర పోషించాలి అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం: మనోహర్‌రెడ్డి

లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సమావేశం సాధారణ పార్టీ సమావేశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించే బాధ్యతతో ఏర్పాటు చేసిన సమావేశం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలీస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలు, రౌడీ షీట్లు, బైండ్ ఓవర్ కేసులు తదితర అంశాల్లో న్యాయవాదులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

నియోజకవర్గ కమిటీలను వెంటనే పూర్తి చేసి, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన న్యాయసహాయం 24 గంటలు అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. లీగల్ సెల్‌లో నిజాయితీగా, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని ప్రోత్సహించాలని, అవకాశవాదులను దూరంగా ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలో పార్టీ అభ్యర్థులకు పూర్తి న్యాయపరమైన రక్షణ కల్పించేందుకు లీగల్ సెల్ రాష్ట్రవ్యాప్తంగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

పట్టిసీమ ఫలం..

సీఎం చంద్రబాబుకు కృష్ణా డెల్టా రైతుల కృతజ్ఞతలు

పట్టిసీమ ద్వారా నీరందించిన సీఎం చంద్రబాబును కలిసిన కృష్ణా డెల్టా రైతులు

చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్' అంటూ శాలువాతో సత్కరించిన రైతులు

పట్టిసీమతో 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణాకు తరలించామన్న సీఎం

పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చామని వెల్లడి

ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు జల భరోసా కల్పించిన ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడికి డెల్టా రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి సీఎంను కలిసిన రైతులు.. ఆయనను శాలువాతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్'గా, 'జలప్రదాత'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పట్టిసీమ ద్వారా గోదావరి వరద నీటిని కృష్ణా డెల్టాకు తరలించి, అదే సమయంలో శ్రీశైలంలో పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు అందించి అన్ని ప్రాంతాలకు న్యాయం చేశారని కొనియాడారు. కేవలం చంద్రబాబు ముందుచూపుతోనే ఇది సాధ్యమైందని, ఆయన కృషితోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలమైందని అన్నారు. పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు సుమారు 500 టీఎంసీల నీటిని తమ ప్రాంతానికి అందించడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రైతుల అభినందనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, వారికి ధన్యవాదాలు తెలిపారు. పట్టిసీమ ద్వారా వచ్చిన నీటితో కృష్ణా డెల్టాలో సిరులు పండించిన రైతుల కృషిని ఆయన అభినందించారు. "పట్టిసీమ లిఫ్ట్ ద్వారా గత 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి వరద నీటిని కృష్ణా బేసిన్‌కు విజయవంతంగా తరలించాం. ఈ ప్రాజెక్టుతో సాధించిన జలవిజయం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఆలోచన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం డెల్టా రైతుల కష్టాలు తీర్చి, సంపద సృష్టించడమే," అని సీఎం వివరించారు. పట్టిసీమ విజయంతో రెండు ప్రాంతాలకు మేలు జరిగిందని చంద్రబాబు తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లో వినియోగించుకోవడం ద్వారా పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమలోని సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించగలిగామని చెప్పారు. దీనివల్లే రాయలసీమలో 'కియా' వంటి ప్రతిష్ఠాత్మక పరిశ్రమలకు కూడా నీటిని అందించడం సాధ్యమైందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంపూర్ణ జల భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇరిగేషన్ క్యాలెండర్‌ను పక్కాగా అమలు చేసి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

గాడిన పడుతున్న ఆర్థిక వ్యవస్థ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుడ్ న్యూస్. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్న ఆ రాష్ట్రం ఇప్పుడు గాడిలో పడుతుంది. చంద్రబాబు దార్శనీయకమైన పరిపాలన ఆ రాష్ట్రానికి ఆయువు పట్టు లాగా మారింది. ఆయన నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తోంది. ఇప్పుడు ఏకంగా జాతీయ సగటును మించిపోయింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ వసూళ్లు ఊరట కలిగించే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలలో కదలిక కొనసాగుతోంది. ముఖ్యంగా 2026 సెప్టెంబర్ లో ఏపీ నెట్ జిఎస్టి వసూళ్లు జాతీయ వృద్ధి సగటును మించిపోయాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది.2026 సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ నెట్ జిఎస్టి వసూళ్లు 3,182.87 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది వసూళ్లు సెప్టెంబర్ నెలలో 2,789.50 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వసూళ్ల వృద్ధి 14.1 సున్న శాతంగా నమోదయింది. ఇక ఇదే సమయంలో జాతీయస్థాయిలో పోస్ట్ సెటిల్మెంట్ నెట్ జిఎస్టి వృద్ధి రేటు సాగటు 8 శాతం గా ఉంది. అంటే జాతీయ సగటుతో పోల్చి చూస్తే ఏ అభివృద్ధి గణనీయంగా నమోదయింది.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పరిశీలిస్తే రాష్ట్ర నెట్ జిఎస్టి వసూళ్లు 19,635.49 కోట్లకు చేరుకున్నాయి. గత ఎడాది ఇదే కాలంలో 16,760.21 కోట్లుగా వసూళ్ళు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా 18% వృద్ధి నమోదయింది.

కమల్ అమృత్ వాణి-282



నిజవాగ్దానం యస్యాస్తి కార్యే తస్య దృఢం మనఃి
వచసా కర్మణా చైవ విశ్వాసం జనయేన్నరఃిి
తాత్పర్యం. మాట ఇవ్వడం సులభం. ఆ మాటను నిలబెట్టుకోవడం గొప్పతనం.మనిషి విలువ అతని మాటల వైభవంలో కాదు, వాటి ఆచరణలో ఉంటుంది.ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే వ్యక్తి ఇతరుల హృదయాల్లో చెరగని నమ్మకాన్ని నిర్మిస్తాడు.పరిస్థితులు మారినా తన బాధ్యతను మరచిపోనివాడే నిజమైన విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం. మాటకు,చేతకు మధ్య దూరం తగ్గినప్పుడే వ్యక్తిత్వానికి గౌరవం, జీవితానికి సార్థకత లభిస్తాయి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రశ్నిస్తే.. హౌస్ అరెస్టులా?

-ఓట్ల చోరీపై ప్రశ్నిస్తే హౌస్ అరెస్టా?
-షర్మిలమ్మను అడ్డుకోవడమేనా ప్రజాస్వామ్యం?
-కాంగ్రెస్ పోరాటం ఆగదు!



పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 10

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాజ్‌భవన్‌కు శాంతియుత నిరసన తెలియజేయడానికి వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను కూటమి ప్రభుత్వం పోలీసుల ద్వారా హౌస్ అరెస్ట్ చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. ప్రజల ఓటు హక్కుపై ప్రశ్నలు లేవనెత్తడం నేరం కాదు. ప్రజల తరఫున గొంతెత్తే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఓట్ల చోరీపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి.. ప్రజల గొంతును అణచివేయకూడదు! అధికారం శాశ్వతం కాదు.. ప్రజాస్వామ్యమే శాశ్వతం. ప్రజల ఓటు హక్కును, ప్రశ్నించే హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది అని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు.



పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యం

-ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా
-ప్రజా దర్బార్లో బీటెక్ రవిలి



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10

పులివెందుల టీడీపీ కార్యాలయంలో శనివారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి 'ప్రజాదర్బార్' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా బీటెక్ రవి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



చిన్నారుల చికిత్సకు ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా

-పీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫార్సు లేఖ అందజేత
-ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడి కుటుంబం



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 10

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అండగా నిలిచారు.?సింహాద్రిపురం మండలానికి చెందిన షేక్ ఆవిద్ హుస్సేన్‌కు 9 ఏళ్లు, 8 ఏళ్ల వయస్సు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిద్దరూ తీవ్రమైన తలసేమియా వ్యాధితో బాధపడుతుండటంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఒక్కొక్కరికి దాదాపు రూ.15 లక్షల చొప్పున,ఇద్దరికీ కలిపి మొత్తం రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. వ్రధాని సహాయ నిధి (పీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేసుకుంటే చికిత్స అందిస్తామని ఆసుపత్రి వర్గాలు సూచించాయి. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబం ఇంత భారీ మొత్తాన్ని భరించలేక దిక్కుతోచని స్థితిలో పడింది. దీంతో బాధితుడు ఆవిద్ హుస్సేన్ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. చిన్నారుల పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించిన ఎంపీ అవినాష్ రెడ్డి చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయం అందించేలా పీఎం రిలీఫ్ ఫండ్‌కు తన అధికారిక లెటర్ హెడ్‌పై సిఫార్సు లేఖ (రెఫరల్ లెటర్) అందజేశారు. తమ పిల్లల ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే స్పందించి అండగా నిలిచిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి బాధితుడి కుటుంబసభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రానికి అభివృద్ధి కిరీటం-- నాలుగు

నియోజకవర్గాల సరిహద్దులు దాటి దూసుకెళ్తున్న తుడా మెగా విజన్

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 10 అక్టోబర్

తిరుపతి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతుతిరుపతి ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తున్న తుడా మాస్టర్ ప్లాన్ ట్రాఫిక్ ఫ్రీ కారిడార్లు.100 అడుగుల గ్రీన్ ఫీల్డ్ హైవేలు ఏడుకొరల వైభవం ఇక తిరుపతి వీధుల్లోనూ కనిపించాలి తిరుమల బ్రహ్మోత్సవ శోభతో తిరుపతి జిల్లా వెలగాలి. తుడా చైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రజా ధనానికి సంపూర్ణ రక్షణ పారదర్శక పాలనకు తుడానే నిదర్శనం:ఆర్థిక లోటున్నా తుడా ను పరుగులు పెట్టిస్తున్న చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గత వైకాపా పాలనలో రూ. 450 కోట్లు ఉన్నా శూన్యం.. నేడు నిధుల కొరత ఉన్నా రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు బీసీలకు 34% రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వానికే సాధ్యం

-చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని

గత ప్రభుత్వంలో 'తుడా' అంటే కేవలం ఒక్క నియోజకవర్గానికో లేక చిన్నపాటి పనులకో పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితిని పూర్తిగా మార్చి వేశామని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువనేత నారా లోకేష్ మార్గదర్శకం లో తిరుపతి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు సమగ్ర ప్రణాళికలతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

-ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతు

తుడా కార్యకలాపాలను ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాల్లో విస్తరిస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజావసరాలకు పెద్దపీట వేస్తూ,తిరుపతికి వచ్చే లక్ష నుంచి లక్షన్నర మంది యాత్రికుల అవసరాల అనుగుణంగా ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడకుండా అధునాతన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల వ్యవస్థను సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు. నగర పరిసరాల్లో ఎన్నడూ లేని విధంగా 19 కిలోమీటర్ల మేర సుమారు ?200 కోట్ల వ్యయంతో 8 ప్రధాన మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శెట్టిపల్లి పరిధిలో 80 అడుగులు,100 అడుగుల విశాలమైన రోడ్లను నిర్మిస్తున్నామని,ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ ప్రతిష్టాత్మక లేఅవుట్ ను రాబోయే మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని దామినేడు ప్రాంతంలో గతంలో వేసిన లేఅవుట్లు, ప్లాట్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే తో చర్చించి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అన్ని విధాలా రోడ్డు మౌలిక సదుపాయాలు కల్పించేలా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రోజుకు 40 నుంచి 50 వేల మంది భక్తులు దర్శించుకునే తిరుచానూరు ఆలయం వద్ద ట్రాఫిక్, పార్కింగ్ ఇబ్బందులు తొలగించేందుకు టీటీడీ నిధులు ?90 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర రోడ్ల పనులు చేపట్టామని స్పష్టం చేశారు. తిరుచానూరుకు పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, అన్నదానం చేసుకునేందుకు ప్రత్యేక ప్రదేశాలు కేటాయిస్తున్నామని,రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోకుండా ప్రత్యేక కారిడార్ రూపొందిస్తున్నామని అన్నారు. మదనపల్లె -- తిరుపతి, తిరుపతి -- బెంగళూరు హైవేలను కలుపుతూ కల్యాణి డ్యామ్ నుంచి రంగంపేట,కొటాల, ఐతేపల్లి మీదుగా 6.8 కిలోమీటర్ల మేర 100 అడుగుల గ్రీన్ ఫీల్డ్ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు పేరూరు చెరువు నుంచి తుమ్మలగుంట మీదుగా అవిలాల ట్యాంకు కు నిరంతర నీటి సరఫరా కోసం ఎమ్మెల్యే గారితో కలిసి పలుమార్లు సమీక్షించి ?30 కోట్లతో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నత్త నడక నడుస్తున్న తుడా టవర్స్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వంలో రాత్రింబవళ్లు పనిచేసి పూర్తి దశకు తెచ్చామని, మరో 2-3 నెలల్లో అంతర్జాతీయ బ్రాండ్లతో,కమర్షియల్ షాపులు, రెసిడెన్షియల్స్ అందుబాటులోకి వస్తాయని వివరించారు. రాబోవు బ్రహ్మోత్సవాలు కేవలం కొండ పైనే కాకుండా తిరుపతి పట్టణంలో కూడా పండుగ వాతావరణం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు నగర వ్యాపారులు, లాడ్జీలు, హోటళ్లు, భవన యజమానులు తమ ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించి,వీధుల్లో అన్నదానాలు నిర్వహిస్తూ తిరుపతిని సందర్శించే యాత్రికులకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్నవన్నీ ఫేజ్-1 పనులని, వచ్చే డిసెంబర్ నాటికి ఫేజ్-2 కింద మరిన్ని భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడతామని, తుడాను ప్రజాహిత సంస్థగా నిలబెడతామని హామీ ఇచ్చారు.

-చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ

గత ప్రభుత్వంలో తుడా వద్ద దాదాపు రూ. 450 కోట్ల నిధులు



ఉన్నప్పటికీ ప్రజోపయోగ పనులకు ఏమాత్రం ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో నిధుల కొరత ఉన్నప్పటికీ,తుడా చైర్మన్ గా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విని,అధికార యంత్రాంగం సహకారంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని సమస్యలను అర్థం చేసుకుని, డ్రైనేజీ, సీసీ రోడ్లు, లింక్ రోడ్ల అభివృద్ధికి తుడా ద్వారా అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నందుకు దివాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. 2018లోనే తెలుగుదేశం హయాంలో ఐతేపల్లి -- రంగంపేట రోడ్డుకు ప్రణాళికలు రచిస్తే, గత వైకాపా ప్రభుత్వం దాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రస్తుతం తుడా ద్వారా మొదటి విడతగా రూ.49 కోట్లతో టెండరు ప్రక్రియ పూర్తి,రెండో విడతగా మరో రూ. 46 కోట్లు కేటాయించామని,అవసరమైన చోట బ్రిడ్జిలు,అండర్ రైల్వే పాస్‌లను అనుసంధానిస్తూ ఆధునిక 100 అడుగుల రోడ్డును నిర్మిస్తున్నామని చెప్పారు. మదనవల్లె - తిరుపతి రోడ్ల అనుసంధానంతో పాటు ఐతేపల్లి వడమాలపేట,ఆర్సీ పురం బైటర్ బైపాస్ రోడ్ల ద్వారా చుట్టుపక్కల గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. రోడ్ల విస్తరణ వల్ల ఆయా ప్రాంతాల్లోని స్థానిక రైతులు, ప్రజల భూముల విలువ గణనీయంగా పెరిగి, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతున్నాయని, స్థానికులు కూడా రోడ్ల విస్తరణకు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గత వైకాపా పాలనలో ఆ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీ ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. నేడు కోర్టు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ గార్ల నాయకత్వంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కేలా పూర్తి న్యాయం చేస్తామని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు.

అంగరంగ వైభవంగా సింహాద్రిపురం లో బ్రహ్మోత్సవ శోభ

-పలు ఆలయాల లో దసరా వేడుకలకు ముస్తాబు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 10

సింహాద్రిపురం లో నవరాత్ర బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరగనుంది ఈనెల 11 నుంచి20వతేది వరకు ఆలయ కమిటివారు అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వ హన కు సిద్ధం చేసారు మాడవీధుల్లో సాయింత్రం స్వామి వారిని పల్లకి సేవ నిర్వహించనున్నారు దశమి రోజు శ్రీవారి కళ్యాణం కడు రమణీయంగా నిర్వ హించనున్నారు. తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరగనుంది సాయింత్రం శ్రీవారు రథంపై గ్రామోత్సవం లో మహిళా బృందం చే కోలాట ప్రదర్శనం శివశంకర్ బృందం చే డ్రమ్స్ వాయిద్యాలు నడమ ,రథోత్సవం జరగ నున్నదన్నారు ఆలాగే పాతూరు చౌడేశ్వరి అమ్మవారు





కొత్తూరు బైపాస్ రోడ్డు చౌడేశ్వరి దేవీ అమ్మవారుక నకదుర్గమ్మవారు,ఏడుబిల్లల పెద్దమ్మ ఆలయం మహిళా మండలి వీధి పెద్దమ్మ ఆలయం లలో కూడా దసరా వేడుకలుఏర్పాటుకు సిద్ధం చేసారు. అంకాలమ్మ గూడూరు అంకాలమ్మఆలయం లో కూడా దసరా వేడుకకు ఆలయం సిద్ధం చేసారు.

ఉద్రిక్తంగా చలో లోక్‌భవన్

-ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు
-ఏఐఎస్వీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్

విజయవాడ పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి కోట్లాది ఓట్లు తొలగించారనే ఆరోపణలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్‌భవన్ కార్యక్రమం విజయవాడలో ఉద్రిక్తతకు దారితీసింది. నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన నాయకులను విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన నాయకులు పాల్గొని ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలపై అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ఎన్నికల కమిషన్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారనే ఆరోపణలపై ఎన్నికల కమిషన్ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితులు ఏర్పడితే ప్రజాస్వామ్య వ్యవస్థపై





ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలని, ఓటర్ల జాబితాల రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఓటర్ల తొలగింపులకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాల అంశంపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి ఉద్యమాలను అణచివేయాలని చూస్తోందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, ప్రజల సమస్యలను ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరిన నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడమేనని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి ఓటర్ల జాబితాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాల్లో జరిగిన మార్పులపై సమగ్ర వివరాలను ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో పాటు ఓటు హక్కు పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థులు, యువజనులు, కార్మికులు, రైతులు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత సాధించడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యాలని వారు పేర్కొన్నారు. "దేశ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు. ప్రజల ఓటు హక్కును కాపాడే వరకు, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత సాధించే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ స్పష్టం చేశారు.

అధైర్యపడవద్దు అండగా ఉంటాం







-బాధిత కుటుంబాలకు ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10

అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని బాధ్యత కుటుంబాలకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భరోసా కల్పించారు. శనివారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తన స్వగృహం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో మమేకమై వలు విషయాలను చర్చించారు వీటిలో భాగంగానే వలు ప్రాంతాల నేతలు తమ ప్రాంతంలో నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానం అందించారు. అనంతరం వేంవల్లి మండల పర్యటనలో భాగంగా నాగూరు గ్రామనికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నాగేల్ల రాంప్రసాద్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ఓదార్పు, అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తువ్వపల్లి వెంకటనారాయణ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, చక్రాయపేట మండలం కుప్పం గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త వెంకటరామిరెడ్డి కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగి భరత్ కుమార్ రెడ్డి వారం క్రితం బెంగళూరులో ఆత్మహత్య చేసుకోగా విషయం తెలిసిన అవినాష్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో బాధిత కుటుంబ సభ్యులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్

-వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10 :



లింగాల మండలం మురారించింతల గ్రామానికి చెందిన అంకె రాజు (39) హత్య కేసును పోలీసులు చేదించడం జరిగిందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ వివరాలు వెల్లడించారు. కుమార్తెను అత్తగారింటి వేధింపుల నుండి కాపాడుకున్న ఒక తండ్రి, ఆ కక్షతో వచ్చిన నిందితుల చేతిలో దారుణంగా హత్యకు గురైన సంఘటన కడప జిల్లా లింగాల మండలంలో తీవ్ర సంచలనం రేపింది. ఈ దారుణానికి ఒడిగట్టిన వేంపల్లి టౌన్‌కు చెందిన లింగాల సుధీర్, ముందుగుండు దిలీప్‌లను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మురారించింతల గ్రామానికి చెందిన అంకె రాజు కుమార్తె విజయపై ఆమె అత్తగారింట్లో అనుమానంతో తీవ్రంగా చిత్రహింసలు పెట్టేవారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రి అంకె రాజు, తన కుమార్తె పడుతున్న నరకాన్ని చూడలేక ఆమెను, 18 నెలల మనవడు మన్విత్ కుమార్‌ను తన గ్రామమైన మురారించింతలకు తీసుకొచ్చాడు. ఈ క్రమంలోనే అంకె రాజు కుటుంబానికి, వేంపల్లికి చెందిన లింగాల సుధీర్ అనే యువకుడికి మధ్య తీవ్ర వివాదం, ఏర్పడ్డాయి.కుమార్తెను పుట్టింటికి తీసుకువచ్చాడనే కక్షను మనసులో పెట్టుకున్న వేంపల్లికి చెందిన లింగాల సుధీర్, తన స్నేహితుడు ముందుగుండు దిలీప్ తో కలిసి అక్టోబర్ 2వ తేదీ అర్ధరాత్రి దాదాపు 10 గంటల సమయంలో నిందితులిద్దరూ మురారించింతలలోని అంకె రాజు ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్న అంకె రాజు కుమార్తె విజయను, మనవడు మన్విత్ కుమార్‌ను "తన ఇంటికి రా" అంటూ బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీనిని గమనించి అడ్డువడిన తండ్రి అంకె రాజుపై సుధీర్ తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఛాతి, వీపు, ఎడమ చేతిపై తీవ్ర గాయాలైన అంకె రాజును ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుమారుడు దామోదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లింగాల పోలీసులు కేసు నమోదు చేశారు. కడపజిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ , పులివెందుల డీఎస్పీ బి.మురళి ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సీఐ కె. శాంతిలాల్, లింగాల ఎస్ఐ డి.జగదీశ్వర రెడ్డి తమ సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో వేంపల్లికి చెందిన నిందితులిద్దరూ అంబకపల్లి గ్రామం నుండి ముదిగుబ్బ వెళ్లే రూట్ రోడ్డు మొదటి మలుపు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు వారిని బంధించారు. నిందితులపై కొత్త భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు ఆర్మ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గండి ఆలయంలో వివిధ సామగ్రి సరఫరాకు టెండర్ల ఆహ్వానం

-ఈ నెల 22న టెండర్ల ప్రక్రియ.. 11 రకాల సరఫరా హక్కులకు అవకాశం

గండి అక్టోబరు 10 (కదిలించే వార్త):

ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో వివిధ రకాల సామగ్రి సరఫరా కోసం ఈ-టెండర్లు, సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు టెండర్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దేవస్థానానికి అవసరమైన వస్త్రాలు, ప్లంబింగ్, స్టేషనరీ, ఎలక్ట్రికల్ సామగ్రి, ప్రింటింగ్, ఎంవీ ఫారాలు, ఫ్లెక్స్ బోర్డుల సరఫరా, మామిడి తోరణాలు, అరటి పిలకలు, అరటి ఆకుల సరఫరా హక్కులకు టెండర్లు ఆహ్వానించారు. అదేవిధంగా వివాహాలు, శుభకార్యాలకు అవసరమైన వంట పాత్రలు, షామియానాలు, టేబుళ్లు, కుర్చీల సరఫరా, లడ్డూ బాక్సులు, శానిటేషన్ సామగ్రి సరఫరా హక్కులకు కూడా టెండర్లు పిలిచారు.ఆసక్తి గల కాంట్రాక్టర్లు, సరఫరాదారులు నిర్ణీత నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని ఆలయ అధికారులు సూచించారు. టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలను దేవస్థాన కార్యాలయంలో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.



వేంపల్లెలో నేటి నుంచి వాసవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

-122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 10 రోజుల పాటు ప్రత్యేక పూజలు

వేంపల్లె అక్టోబరు 10 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం నుంచి 2026 దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పది రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఈ విషయాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రతిరోజూ ఉదయం మూలవిరాట్ వాసవి మాతకు తోమాల అలంకరణ, ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటల నుంచి వాసవి మాతను వివిధ అవతారాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. పది రోజుల పాటు అర్చకులు శాకల్య నరసయ్య నేతృత్వంలో జపహోమాలు నిర్వహించనున్నారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న రోజువారీ కార్యక్రమాలు ఇలా ఉన్నాయి. అక్టోబరు 11: సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి, రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాలు. అక్టోబరు 12: శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం. అక్టోబరు 13: సాయంత్రం శ్రీ అంబాభవాని దేవి, రాత్రి శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారాలు. అక్టోబరు 14: శ్రీ జయలక్ష్మి దేవి అలంకారం. అక్టోబరు 15: సాయంత్రం శ్రీ వనవిహారిణి దేవి, రాత్రి శ్రీ మోహినీ దేవి అలంకారాలు. అక్టోబరు 16: ఉదయం బిందెసేవ, రాత్రి శ్రీ సరస్వతి దేవి అలంకారం. అక్టోబరు 17: సాయంత్రం శ్రీ మీనాక్షి దేవి, రాత్రి శ్రీ పార్వతీ దేవి అలంకారాలు. అక్టోబరు 18: దుర్గాష్టమి సందర్భంగా రాత్రి శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారం. అక్టోబరు 19: ఉదయం చండీహోమం, పూర్ణాహుతి, రాత్రి శ్రీ భువనేశ్వరి దేవి అలంకారం. అక్టోబరు 20: సాయంత్రం శమీవృక్ష దర్శనం, రాత్రి 9 గంటలకు శ్రీ విజయలక్ష్మి దేవి గ్రామోత్సవం. అక్టోబరు 21: ఉదయం వసంతోత్సవం, రాత్రి పొన్నుసేవ అలంకారంతో వాసవి మాత దర్శనం.ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, తీర్థప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ శ్రీ వాసవి కల్యాణ మండపంలో సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయం వద్ద భారీ స్వాగత ముఖద్వారాలు, పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో నవదుర్గాదేవి కటౌట్లు ఏర్పాటు చేసి పండుగ వాతావరణం నెలకొల్పారు.ఉత్సవాలకు మండల, జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ, వలువురు ప్రముఖులను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం కార్యవర్గ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

స్థానిక ప్రభుత్వాలకు విధులు, నిధులు, అధికారాలు బదిలీ చేయాలి

-ఎన్నికల నిర్వహణతో పాటు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి

-ముఖ్యమంత్రి చంద్రబాబుకు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి

వేంపల్లె అక్టోబరు 10 (కదిలించే వార్త):



రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వల్ల రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికలు నిర్వహించడంతో పాటు స్థానిక ప్రభుత్వాలకు విధులు, నిధులు, అధికారాలను బదిలీ చేయడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.శనివారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించినప్పుడే ఆశించిన ప్రయోజనం కలుగుతుందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపిస్తూ, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, తప్పుడు కేసులు బనాయించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్నికల నిర్వహణకు అర్థం ఉండదని అన్నారు.73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న వ్యవసాయం, పశుసంవర్ధకం, గ్రామీణ గృహ నిర్మాణం, తాగునీరు, గ్రామీణ విద్యుత్ సరఫరా, ప్రజాపంపిణీ వ్యవస్థ, ప్రాథమిక, మాధ్యమిక విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం తదితర 29 అంశాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు విధులు, నిధులు, అధికారాలను బదిలీ చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.అదేవిధంగా 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 12వ షెడ్యూల్‌లో పేర్కొన్న పట్టణ ప్రణాళిక, రహదారులు, నీటి సరఫరా, ప్రజారోగ్యం, పారిశుధ్యం తదితర 18 అంశాలకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు అధికారాలు కల్పించాలని కోరారు.రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఆచరణలో అమలు చేయకపోవడంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమై, నిధులు, అధికారాలు లేని సంస్థలుగా మిగిలిపోతున్నాయని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధమైన ప్రతిపత్తి కల్పించిందని గుర్తుచేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగానే స్థానిక ప్రభుత్వాలు కూడా ప్రజలకు సేవలందించే స్వయంపాలన సంస్థలుగా పనిచేయాలంటే వాటికి తగిన విధులు, నిధులు, అధికారాలు ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలను అమలు చేసి, 11వ, 12వ షెడ్యూళ్లలో పేర్కొన్న అంశాలకు సంబంధించి స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలను బదిలీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాహుల్ గాంధీ రాద్ధాంత రాజకీయాలు మానుకోవాలి

-ఆరు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నిరాశే.. ప్రజల విశ్వాసం కోల్పోయింది: భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె అక్టోబరు 10 (కదిలించే వార్త):

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాద్ధాంత రాజకీయాలు మానుకొని ప్రజాతీర్పును గౌరవించాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ సూచించారు. శనివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆరు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క స్థానంలోనూ విజయం దక్కలేదని విమర్శించారు.అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమిత మైందని, పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి 1.22 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ రాజకీయ వైఖరిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయని అన్నారు.ఢిల్లీలో వరుసగా ఎన్నికల్లో సీట్లు సాధించలేకపోవడం, బిహార్‌లో పరిమిత విజయాలు, పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ బలహీనపడటం వంటి అంశాలను ప్రస్తావిస్తూ పార్టీ నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు కృషి చేయాలని హితవు పలికారు.ఎన్నికల్లో ఓటమి ఎదురైన ప్రతిసారీ ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితాలపై ఆరోపణలు చేయడం సరికాదని గాలి హరిప్రసాద్ అన్నారు. ప్రజల తీర్పును అంగీకరించి, తమ పార్టీ వైఫల్యాలపై సమీక్ష చేసుకోవాలని సూచించారు. దేశంలో ఓటు చోరీ కంటే కాంగ్రెస్ ప్రజలకు దూరం కావడమే ప్రధాన సమస్య అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి, సమర్థ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.రాహుల్ గాంధీ ఇప్పటికైనా రాజ్యాంగ సంస్థలపై విమర్శలు చేయడం మానుకొని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గాలి హరిప్రసాద్ సూచించారు. ప్రజల తీర్పును గౌరవించడం, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం రాజకీయ పార్టీలకు ముఖ్యమని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 10



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

మైత్రి లే అవుట్‌లో రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

-వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10



ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చేవట్టిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా వైఎస్ మనోహర్ రెడ్డి మైత్రి లే అవుట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో నెలకొన్న రోడ్డు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న వైఎస్ మనోహర్ రెడ్డి, రోడ్డు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకులు నరసింహారెడ్డి, సురేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మోట రాజశేఖర్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీకి సిద్ధం

-పులివెందుల నియోజకవర్గం లో అభివృద్ధి పనులు సాగలేదు

-వైయస్ షర్మిల ఆదేశాల మేరకు ముందుకు వెళ్తాం

-వైయస్ షర్మిల కలిసిన ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10



జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని, వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని పులివెందుల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం విజయవాడలో ఏపీ సి సి అధ్యక్షురాలు షర్మిల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని అభివృద్ధి పనులు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు సిద్ధం కావాలని ఆమె తెలిపారు అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని షర్మిలారెడ్డి తెలిపినట్లు ఆయన తెలిపారు. పివిఎల్ షర్మిల రెడ్డిని కలిసిన ధ్రువ కుమార్ రెడ్డి

అంధుల ఆశ్రమం నిత్యావసర సరుకులు దుస్తులు పంపిణీ



పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 10

పులివెందుల వట్టణం కచేరీ రోడ్డు గీత మందిరం పక్కన శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం యందు కర జార సింహ చలం పుట్టిన రోజు సందర్భంగా నిత్యావసర సరుకులు డడుస్తులు పంపిణీ చేయడం జరిగింది . (సింహ చలం డడ ప్రియాంక) దంపతులు ని ఆశ్రమం నిర్వాహకులు అనిమే ల రామ మోహన్ , గురు మూర్తి దుశాలవతి తో సన్మానం చేశారు.ఆయను ఆరోగ్య నిండు నూరేళ్ళు దేవుళ్ల ఆశిసులు తోడుగా ఉండాలి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో భువన్ కర జార కుటుంబ సభ్యులు ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు..

గాలివీడులో కేటుగాడి చేతివాటం.

-రూ.500 పెట్రోల్‌కు టోకరా.



రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 10

గాలివీడు మండలంలోని బస్ స్టాండ్ సమీపంలో ఉన్న పోలీస్ పెట్రోల్ బంకులో శనివారం ఉదయం ఓ వ్యక్తి రూ. 500 విలువైన పెట్రోల్ పోయించుకుని, డబ్బులు చెల్లించేందుకు ఆన్ లైన్ లో స్కాన్ చేస్తున్నట్లు నటించి వరారయ్యాడు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, నిందితుడు ఉపయోగించిన బైక్ నంబర్ ఎపి 03 ఇఎన్ 5301గా గుర్తించారు. ఆ నంబర్‌తో వాహన వివరాలను వరిశీలించగా, బైక్ రిజిస్ట్రేషన్ వివరాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెట్రోల్ బంక్ నిర్వాహకులు సూచిస్తున్నారు...

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు!

-పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి: టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

వేంపల్లె అక్టోబర్ 10 (కదిలించే వార్త):



ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించినట్లు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన సెలవులను అన్ని పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహించడం, విద్యార్థులను తరగతులకు హాజరుకావాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు.విద్యార్థులు దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకునేందుకు, విశ్రాంతి పొందేందుకు సెలవులు ఉపయోగపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించే పాఠశాలలను అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

ఓట్ల చోరీపై ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులా

-వైఎస్ షర్మిలమ్మను అడ్డుకోవడంపై కాంగ్రెస్ నేత మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఖండన

-ప్రజల ఓటు హక్కును, ప్రశ్నించే హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది





వేంపల్లె అక్టోబర్ 10(కదిలించేవార్త):

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాజ్‌భవన్‌కు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను కూటమి ప్రభుత్వం పోలీసుల ద్వారా హౌస్ అరెస్ట్ చేయించడాన్ని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు .ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, ప్రజల ఓటు హక్కుపై ప్రశ్నలు లేవనెత్తడం నేరం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ఓట్ల చోరీకి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులను అడ్డుకోవడం తగదని ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల గొంతును అణచివేయకుండా, వారి హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.అధికారం శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యమే శాశ్వతమని ఆయన అన్నారు. ప్రజల ఓటు హక్కును, ప్రశ్నించే హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

జేఎన్‌టీయూఏసీఈపీలో "సర్వజ్ఞ 2K26" ఘనంగా ముగింపు





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10:

జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల, పులివెందులలోని సీఎస్ఈ విభాగం నిర్వహించిన మూడు రోజుల సాంకేతిక ఉత్సవం "సర్వజ్ఞ 2K26" శనివారం విజయవంతంగా ముగిసింది., సీఎస్ఈ విద్యార్థులు జెన్ఏఐ, ఫుల్ స్టాక్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ అంశాలపై మూడు వర్క్‌షాప్‌లను నిర్వహించి, స్టూడెంట్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ముగింపు సమావేశానికి పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఏ.పి. శివకుమార్ అతిథిగా హాజరై, వివిధ సాంకేతిక పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మూడో రోజు పూర్వ విద్యార్థుల సమావేశం (అలుమ్నీ మీట్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అధికారులు

-ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి

-ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 10



రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పులివెందుల పట్టణంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది.ఇందులో భాగంగా స్థానిక జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను శనివారం రెవెన్యూ,మున్సిపల్ మరియు పోలీస్ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో చిన్నయ్య,మున్సిపల్ కమిషనర్ తనూజ, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్,అర్బన్ సీఐ పురుషోత్తం రాజు పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు,సీసీ కెమెరాల నిఘా,బందోబస్తు మరియు ఇతర మౌలిక వసతుల ఏర్పాట్లపై వారు క్షుణ్ణంగా సమీక్షించారు. ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

గుండె ఆపరేషన్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం

-మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

కడప అక్టోబర్ 10 కదిలించే వార్త



నగరంలోని 48వ డివిజన్ హోమియోపతి కళాశాల సమీపంలో నివాసముంటున్న 17 ఏళ్ల ఎం. ఈశ్వర్ పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం ఎన్.బి. అంజాద్ భాష స్పందించి, చికిత్స ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈశ్వర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని అంజాద్ భాష పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందించినందుకు ఈశ్వర్ కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ ఉమైర్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

-ఎపి రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ కార్యదర్శి చిన్న రాముడు

కడప అక్టోబర్ 10 కదిలించే వార్త



అంబేద్కర్ ఆశయాలను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం అమరావతి కడప శాఖ మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ కార్యదర్శి చిన్న రాముడు పిలుపునిచ్చారు. శనివారం ఉమేష్ చంద్ర కళ్యాణ మండపంలో ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం 10వ ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్లీనరీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల ఐక్యత, సంక్షేమం, సామాజిక గౌరవం, సేవాభావం, సాధికారతకు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. మన తోటి సోదరీ, సోదరీమణులను విద్య వైపు పయనించేలా చూడాలని పిలుపునిచ్చారు. తమ సహాయ సహకారాలను అందిస్తానని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ లేకపోతే సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనేకమంది సూచనలు సలహాల మేరకు సంగాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, ప్రొఫెసర్ వినోదిని, ధనుంజయ, శివ రాముడు, దాము, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, విద్యావేత్తలు, వైద్య నిపుణులు, విశ్రాంత ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సునీల్ కుమార్, ఏసీటీఓ బి. బాబు మోసెస్ పాల్గొన్నారు. ేపీసీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ బి.బాబు మోసెస్, జేఏసీ ప్రెసిడెంట్ జి.నాగ భూషణ్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిత్య ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు ప్రవీణ్ కుమార్, రోసయ్య, జయప్ప, సెక్రటరీ రవి కుమార్, ట్రెజరర్ పవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభన్ బాబు, ఆఫీస్ సెక్రటరీ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు శివకుమార్, అశోక్ నాయక్, వినోద్ బాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతను బలోపేతం చేయడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్తాం

-కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లతో సీసీ రోడ్లు, రూ.250 కోట్లతో నగరాభివృద్ధి పనులు

-బీసీలకు పార్టీ పరంగా 34 శాతం సీట్లు కేటాయిస్తాం: ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

కడప అక్టోబర్ 10 కదిలించే వార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. కమలాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించామని, రూ.250 కోట్లతో కమలాపురం నగరాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కొప్పర్తి పారిశ్రామిక కారిడార్‌లో వరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, తద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హార్టికల్చర్‌కు సంబంధించిన ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ శతవిధాలా ప్రయత్నిస్తోందని, ఎన్నికల విషయంలో కోర్టులను ఆశ్రయిస్తూ అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలు దౌర్జన్యాలు, అరాచకాల మధ్య జరిగాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల తీర్పును గౌరవిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ నాయకులు అనేక విధాలుగా వ్యవహరిస్తున్నారని పుత్తా చైతన్య రెడ్డి విమర్శించారు. అబద్ధాలను పదేపదే ప్రచారం చేసి నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ఈడీ విచారణతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 34 శాతం సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల్లోకి వెళ్లి ఎన్నికల ు ఎదుర్కొంటామని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'స్వచ్ఛ తిరుపతి' సాధన దిశగా వడివడిగా పడుతున్న అడుగులు.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 10 అక్టోబర్





స్వచ్ఛ తిరుపతి సాధన దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచనల మేరకు అధికారులు, సిబ్బంది నగరంలోని 102 వార్డు సచివాలయాల్లో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ పర్యవేక్షణలో శనివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే నగరపాలక సంస్థ కార్యాలయం పరిసరాలతో పాటు, మిద్దపైన కూడా తనిఖీ చేసి ముందు మన కార్యాలయం నుండి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మార్పు మన నుండే ప్రారంభం కావాలని ఆదేశించి ఆచరించారు. నగరంలోని అన్ని వార్డు సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రజలకు పారిశుధ్యం పై చక్కని అవగాహన కల్పించినట్లు అవుతుందని సిబ్బందికి పిలుపునిచ్చారు. అందులో భాగంగానే శనివారం నగరంలోని అన్ని సచివాలయాల్లో యుద్ధప్రాతిపదిక పారిశుధ్య పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా శానిటేషన్ సెక్రటరీలు ప్రధాన బాధ్యత తీసుకొని పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య పనులను వేగవంతంగా నిర్వహించారు. సచివాలయాలు, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడటం, చెత్తను సక్రమంగా సేకరించి తరలించడం, మురుగు నిల్వలు లేకుండా చూడటం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం, పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. తిరుపతి నగరం పవిత్రతను, ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. నగర పరిశుభ్రత కోసం ప్రతి అధికారి, ఉద్యోగి సమన్వయంతో, అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని, స్వచ్ఛ తిరుపతి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు మన ఊరు స్వచ్ఛ తిరుపతి గా మారాలంటే ప్రజలందరూ మన ఇల్లు, మన పరిసరాలు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే నినాదంతో పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు పారిశుధ్య కార్యక్రమాలు కేవలం ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని, ప్రతి వార్డు సచివాలయం, పరిసరాల పరిశుభ్రతకు సంబంధిత సిబ్బంది బాధ్యత వహించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నగర ప్రజలకు ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛమైన తిరుపతి -- ఆరోగ్యకరమైన తిరుపతి లక్ష్యంగా నగరపాలక సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

ఆపరేషన్ త్రిశూల్‌తో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు.

-ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల అవగాహన కార్యక్రమాలు.

-ఆటో, బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రయాణికుల భద్రతపై సూచనలు.

తిరుపతి, రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 10



తిరుపతిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు. ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్న ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి నట్ డివిజన్ పోలీస్ అధికారి ఆధ్వర్యంలో ఆటో, బస్సు డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలతో పాటు సంబంధిత ఎస్ఐలు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఏదైనా నేరం లేదా అనుమానాస్పద ఘటన గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. అలాగే, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. మరోవైపు, దక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మహిళలపై నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, ఎన్నికల ప్రశాంత నిర్వహణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పెరటాసి మాసం 4 వ శనివారం భక్తి శ్రీ

గోవిందరాజు స్వామి పారవశ్యంలో నగర సంకీర్తన.

తిరుపతి కదిలించే వార్త 10 అక్టోబర్

తిరుపతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన నగరం పెరటాసి మాసం 4వ శనివారం సందర్భంగా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. శ్రీ మహావిష్ణువుకు, ముఖ్యంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అత్యంత ప్రీతికరమైన పెరటాసి మాసం ప్రారంభం కావడంతో నగర సంకీర్తనకు ప్రత్యేక శోభ సంతరించుకుంది. ఈ పవిత్ర మాసంలో వచ్చే ఐదు శనివారాలు గోవింద నామస్మరణ, భజనలు, నగర సంకీర్తనలో పాల్గొంటే స్వామివారి అనుగ్రహం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సర్వమంగళాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో తిరుపతి నగరంలో నిర్వహించిన నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శనివారం తెల్లవారుజామున బ్రహ్మముహూర్తానికే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఉదయం ఐదు గంటలకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, శ్రీహరి నామస్మరణల నడుమ నగర సంకీర్తన ఘనంగా ప్రారంభమైంది. "గోవింద... గోవింద..." నామస్మరణతో తిరుపతి వీధులన్నీ మారుమోగాయి పెరటాసి మాసం 4వ శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషంగా కనిపించింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు భజనలు చేస్తూ నగర వీధుల్లో ఆధ్యాత్మిక సందేశాన్ని చాటారు. ఈ పవిత్ర మాసంలో వచ్చే ప్రతి శనివారం నగర సంకీర్తనలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని స్మరించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఆధ్యాత్మిక శాంతి, సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఇంటా గోవింద నామం మారుమోగాలని, సమాజంలో భక్తి, సేవాభావం, ఐక్యత పెంపొందాలని సంకల్పంతో నగర సంకీర్తనను నిరంతరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. సంకీర్తన అనంతరం భక్తులకు కత్తుల కిషోర్, కృష్ణంరాజు ల ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగించారు. ఈ కార్యక్రమంలో , తొండమునాటి దశరథ రెడ్డి, , ప్రవచనకర్త చంద్రమౌళి, మునెప్పగారి మునినాథరెడ్డి, రిటైర్డ్ టీచర్ విజయ్ భాస్కర్ రెడ్డి , గుండాల గోపీనాథ్, పురుషోత్తం యాదవ్, మురళి, పొన్నాల జేజిరెడ్డి, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, , మిట్టవల్లి బ్రహ్మానందం, చిత్రవు హనుమంతరావు వాసుదేవరెడ్డి, కొండే చెంగారెడ్డి, అరుణమ్మ, జయమ్మ, విజయకుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ, రేవతి, ఉమాజీ, పద్మ, వై. వద్మావతి, , ధనమ్మ, కల్పన, నాగరాజమ్మ, పద్మావతి, , సుశీలమ్మతో పాటు నగర సంకీర్తన మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

-అనుబంధ పట్టికల అనెక్చర్స్ రూపకల్పన, జనాభా వివరాలు, ఓటర్ల జాబితాల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలి

-నిర్ణీత గడువులో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 10 అక్టోబర్

తిరుపతి జిల్లా, అక్టోబర్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియను నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల రిజర్వేషన్లకు అవసరమైన జనాభా వివరాలు, ఓటర్ల జాబితాలు, అనుబంధ పట్టికల అనెక్చర్స్ తయారీ, పరిశీలన తదితర అంశాలపై సంబంధిత డి పి ఓ సుశీలా దేవి తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి తిరుపతి, సూళ్లూరుపేట ఆర్డీవోలు రామ్మోహన్, దేవేందర్ రెడ్డి లు, జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏం పి డి ఓ లు, జిల్లా పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలయ్యే కాలాన్ని పరిమితం చేసి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి, ప్రజాప్రతినిధులు బాధ్యతలు చేపట్టేలా చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో పాటు, ఆర్థిక సంఘం గ్రాంట్లు సకాలంలో అందేందుకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వుల జీఓ ప్రకారం అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. జీఓ జారీ అయిన అనంతరం నిర్ణీత గడువులోగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, అవసరమైన గెజిట్ ప్రచురణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి సంబంధించిన రిజర్వేషన్లు రాష్ట్ర స్థాయిలో నిర్ణయించబడతాయని, మిగిలిన నిర్దేశిత పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. రిజర్వేషన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ తదితర స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు అవసరమైన అనుబంధ పట్టికలను సంబంధిత అధికారులు ఇప్పటికే సిద్ధం చేస్తున్నారని, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వివరాలతో పాటు మహిళలకు సంబంధించిన రిజర్వేషన్ల పట్టికలను కూడా ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. వార్డు సభ్యుల రిజర్వేషన్ల కోసం ప్రతి వార్డులో సంబంధిత వర్గాలకు చెందిన జనాభా వివరాలను సేకరించి, వాటిని కేటగిరీల వారీగా అవరోహణ క్రమంలో అమర్చాలని తెలిపారు. అధిక జనాభా ఉన్న వార్డులను ముందుగా, తక్కువ జనాభా ఉన్న వార్డులను తరువాత పేర్కొంటూ పట్టికలను రూపొందించాలన్నారు. ఇదే విధంగా సర్పంచ్, ఎంపీటీసీ తదితర స్థానాలకు అవసరమైన అనుబంధ పట్టికలను కూడా నిబంధనలకు అనుగుణంగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే సిద్ధం చేసిన పట్టికలను సంబంధిత అధికారులు మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎక్సెల్ షీట్లు, ఇతర వివరాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి సంబంధించిన డేటాను సమగ్రంగా సిద్ధం చేసి, ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. రిజర్వేషన్ల ఖరారులో జనాభా వివరాలు కీలకమైనవని, ప్రస్తుత ప్రక్రియలో వర్తించే ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాల ప్రకారం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన ఓటర్ల వివరాలను సంబంధిత అధికారులు ఇంటింటి పరిశీలన ద్వారా సేకరించి, ఓటర్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టారని తెలిపారు. బూత్



స్థాయి అధికారులు బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది సమన్వయంతో వివరాలను సేకరించడంతో పాటు, గ్రామసభల్లో వివరాలను చదివి వినిపించి, ధ్రువీకరణ అనంతరం సంబంధిత సమాచారాన్ని ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో సేకరించిన వివరాలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులను నిబంధనల మేరకు పరిశీలించి, రిజర్వేషన్ల ప్రక్రియకు అవసరమైన సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీడీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, మండలాల వారీగా సిద్ధం చేసిన అనుబంధ పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమర్పించి, పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రిజర్వేషన్ల ప్రక్రియలో న్యాయపరమైన అంశాలు, అభ్యంతరాలు లేదా ఇతర సందేహాలు ఎదురైతే వాటిని ముందుగానే గుర్తించి, సంబంధిత నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల పరిధిలోని స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి, తదువరి కేటాయింపుల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలి

-కోటిరెడ్డి సర్కిల్‌లో సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ధర్నా



కడప అక్టోబర్ 10 కదిలించే వార్త

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కడప సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫోరం నాయకుడు కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఏకపక్ష నిర్ణయాలతో ఓటర్ల తొలగింపునకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి కేంద్ర మంత్రికి స్థానం కల్పించడాన్ని వ్యతిరేకించారు. పాత నియామక విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, గుర్రాల గోపాల్, సీనియర్ న్యాయవాది సంపత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, రఘునాథరెడ్డి, మల్లెల భాస్కర్ తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని పలువురు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.

-ప్రజాస్వామ్యం ఆస్తిత్వాని చిదిమేస్తున్న బిజేపీ ప్రభుత్వం.

సిపిఐ. ఏ ఐ యస్ ఫ్

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 10

బీజేపీ కి అనుకూలమైన సర్ ప్రక్రియ ను ఆపాలి. ఓటు చోరి వ్యతిరేక ఉద్యమని బలపరచండి. అని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిజెపి పార్టీతో కుమ్మక్కై బిజెపి గెలుపుకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగానికి తూట్లు వచ్చే విధంగా ప్రజలకు ప్రాథమిక హక్కులైన ఓట్లను ఉద్దేశపురుకంగా తొలగించే ప్రయత్నం చేశారని దేశంలోనే 13 కోట్ల ఓట్లు ఇప్పటికే తొలగించారని బిజెపికి వ్యతిరేక ఓట్లను ఉద్దేశపూర్వకంగానే తొలగిస్తున్నారని. ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ దళిత ఓట్లను తొలగించి. బిజెపి తన మిత్రపక్ష పార్టీలేనా వారి గెలుపు కోసం నర్ ప్రక్రియ ఉపయోగిస్తున్నారు. గత రెండు రోజుల నుంచి ఢిల్లీలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ.ప్రియాంక గాంధీ లను అత్యంత దారుణంగా అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. ఢిల్లీ బాంబే నగరాలలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో నాయకులను విద్యార్థులను అనచి వేస్తున్న తీరును ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. దేశ ప్రజాస్వామ్యానికి పునాది అయినా ఓటు హక్కును పరిరక్షించాల్సిన కేంద్ర ఎలక్షన్ కమిషన్ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తుంది కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి ఎలక్షన్ కమిషనర్ నిక్కాతంగా వ్యవహరించాల్సిన తరుణంలో బిజెపికి అనుకూలంగా పనిచేస్తుందని ప్రజలలో ఆందోళన కలుగుతుందన్నారు ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన రాజ్యాంగ బంధ సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేస్తున్నాయి ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎలక్షన్ కమిషన్ చర్య తీసుకోవాలి. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన ఓటర్లందరికి ఓటు



హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి వర ప్రసాద్. ఏ ఐ యస్ ఫ్ నియోజకవర్గం కార్యదర్శి కోగటం సాధిక్. రెడ్డయ్య రాయప్ప. గంగన్న. సుబ్బారాయుడు. చంద్ర.అబ్రహం.తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి బంగారు లాకెట్, ముత్యాలహారం విరాళం

తిరుమల కదిలించే వార్త అక్టోబర్ 10



తిరుమలలో శ్రీవారి ఆలయంలో జైపూర్ కు చెందిన శ్రీమతి ఆర్తి బిందాల్ దంపతులు తిరుమల శ్రీవారికి శనివారం రూ.51.55 లక్షలు విలువైన 174 గ్రాముల బంగారు లాకెట్, ముత్యాల హారాన్ని విరాళంగా అందించారు. వీటిలో రూ.44.35 లక్షలు విలువైన వజ్రాలు, రత్నాలు పొదిగిన 147 గ్రాముల బంగారు లాకెట్, రూ.7.20 లక్షలు విలువైన వజ్రాలు, కెంపులు పొదిగిన 27 గ్రాముల మూడు వరుసల ముత్యాల హారాలు ఉన్నాయి. ఈ మేరకు దాత తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఆభరణాలను అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



-61వ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 61వ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని





నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక, మౌలిక వసతులు, రెవెన్యూ, పింఛన్లు, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి ప్రజలు అర్జీలను అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావడానికి ప్రజా దర్బార్ ఒక వేదికగా ఉపయోగపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన డీఎస్పీ కరుణాకర్ రావు భేటి

-నగరంలో పరిస్థితుల గురించి చర్చలు

-శాంతి భద్రతల విషయంలో రాజీవద్దని ఎమ్మెల్యే సూచన

-మా వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పిన దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :



ఇటీవల అనంతపురం నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో భేటి అయ్యారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన డీఎస్పీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతిభద్రతలు, నగరంలో పరిస్థితులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగర ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే ధ్యేయంగా శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అలజడులు లేకుండా చూడాలన్నారు. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

వేలంక రోడ్డు విస్తరణకు తోట నవీన్ రూ.50 లక్షల విలువైన భూమి దానం

-గ్రామాభివృద్ధికి తోట నవీన్ కుటుంబం ఉదారత

-ధన్యవాదాలు తెలియచేసిన వేలంక గ్రామ పెద్దలు

కిర్లంపూడి.అక్టోబర్ 10 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామ శివారు నుంచి వేలంక గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు విస్తరణకు సుమారు రూ.50 లక్షల విలువైన భూమిని దానం చేసేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జెడ్పి ప్రతిపక్ష నేత తోట నవీన్‌తో పాటు ఆయన సోదరులు ముందుకు వచ్చారు. గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వారు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వేలంక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిల్లంగి శివారు నుంచి వేలంక గ్రామానికి వెళ్లే రోడ్డు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2.14 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే ప్రస్తుతం ఈ రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైతం తప్పించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాయి. గతంలో ఈ కారణంగా వేలంక గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరుతూ వేలంక గ్రామ పెద్దలు,





పలువురు గ్రామస్తులు కిర్లంపూడిలోని తోట నవీన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిసి విజ్ఞప్తి చేశారు. రోడ్డు వెంబడి ఉన్న ఆయన పొలం నుంచి సుమారు కిలోమీటరు మేర ఐదు అడుగుల వెడల్పున స్థలాన్ని రోడ్డు విస్తరణకు కేటాయించాలని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన తోట నవీన్ వారితో కలిసి రోడ్డు వెంబడి ఉన్న తన పొలాన్ని సందర్శించారు. రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని కాలినడకన పరిశీలించారు. ఈ క్రమంలో తన పొలానికి ఆనుకుని ఉన్న అరెకరానికి పైగా భూమి అవసరమని గుర్తించి, ఆ భూమిని తనతో పాటు తన సోదరుల తరఫున రోడ్డు అభివృద్ధికి దానంగా ఇస్తున్నట్లు గ్రామస్తుల సమక్షంలో ప్రకటించారు. దానం చేయనున్న భూమి విలువ సుమారు రూ.50 లక్షలకు పైగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. తమ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇంత విలువైన భూమిని దానం చేసేందుకు ముందుకు వచ్చిన తోట నవీన్‌తో పాటు ఆయన సోదరులకు గ్రామ పెద్దలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలంక గ్రామ పెద్దలు నీలగిరి చిట్టిబాబు, గండే చినరాజు, బేతాళ బాబ్జి, గండే కాశీ విశ్వనాధ్, ఇంటి చెల్లారావు, గండే రాయుడు, బేతాళ భాస్కరరావు, బేతాళ వీరబాబు, కుంచే శ్రీరామ కొండలరావు, శెట్టి సాంబమూర్తి, ఇంటి వీరబాబు, ఉప్పు కృష్ణ, గండే బుజ్జి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అడోబ్ హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలే కు ఆదిత్య విశ్వవిద్యాలయ విద్యార్థులు

-మూడు లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు

-తుది ఎనిమిది టీమ్లలో ఆదిత్య'నెక్సోరా

-తెలుగురాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక విద్యాసంస్థ

-అక్టోబర్15న నోయిడాకు విద్యార్థులబృందం

గండేపల్లి అక్టోబర్ 10 (కదిలించే వార్త)



అడోబ్ యూనివర్సిటీ హ్యాకథాన్--2026లో ఆదిత్య విశ్వవిద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి గ్రాండ్ ఫినాలే కు ఎంపికైనట్లు ప్రో. ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.మూడు లక్షలకు పైగా రిజిస్ట్రేషన్ లు నమోదైన ఈ పోటీలో విశ్వవిద్యాలయానికి చెందిన 'టీమ్ నెక్సోరా' గ్రాండ్ ఫినాలే కు ఎంపికైన ఎనిమిది జట్లలో స్థానం సాధించింది అని.తెలుగు రాష్ట్రాల నుంచి ఈ తుది పోటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక విద్యాసంస్థగా ఆదిత్యవిశ్వవిద్యాలయం నిలిచిందని ఆనందం వ్యక్తం చేసారు.గ్రాండ్ ఫినాలే లో పాల్గొనేందుకు విద్యార్థుల బృందం అక్టోబర్ 15న నోయిడాకు పయనం కానుందని చెప్పారు.ఐఐటీ పాట్నా,ఐఐటీ గువాహటి,ఐఐటీ అలహాబాద్,అమృత విశ్వవిద్యాపీఠం--కోయంబత్తూరు,శివనాడార్ విశ్వవిద్యాలయం--గ్రేటర్నో యిడా,అటల్ బిహారీవాజ్‌పేయి--ఇండియన్‌ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్‌ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ అండ్‌మేనేజ్ మెంట్,ఇంద్ర ప్రస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ--ఢిల్లీతోపాటు ఆదిత్య విశ్వవిద్యాలయం గ్రాండ్ ఫినాలేలో పాల్గొననుంది. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సరసన స్థానం సాధించడం ఆదిత్య విద్యార్థులు సాంకేతిక ప్రతిభకు, నిరంతర కృషి,పట్టుదలకు నిదర్శనం అన్నారు.టీమ్నెక్సోరా 'లో ధనుష్ కొనకొండ్ల,అజర్య పాల్ అంత పర్తి,శ్రీరాజ్ గంగిశెట్టి సభ్యులుగా ఉన్నారు.వీరికి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం హ్యాకథాన్ కో -ఆర్డినేటర్. ఎం. అశోక్ తేజ మెంటర్‌గా మార్గదర్శకత్వం వహిస్తున్నారు.జాతీయ స్థాయి వేదిక పై ఆదిత్య విశ్వవిద్యాలయానికి గుర్తింపు తీసుకొచ్చిన ఈ బృందం సాధన తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలు, సమష్టి కృషి కి ఈ విజయం అద్దం పడుతోంది.గ్రాండ్ ఫినాలే లో నెక్సోరా టీమ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని డివ్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి.శ్రీనివాస్,రిజిస్ట్రార్ డా.జి.సురేష్, ప్రో.వైస్ ఛాన్సలర్ లు డా.ఎస్. రమాశ్రీ,డా.ఏ.రమేష్,డా.రవి తంగజం, డీన్ టెక్నికల్ ట్రైనింగ్ జి.రాము ఆకాంక్షించారు.

ప్రపంచ పెట్టుబడిదారుల వారోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఐటీలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

రోటరీపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

రోటరీపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్), ఎస్ఆర్ఐటీలో ప్రపంచ పెట్టుబడిదారుల వారోత్సవం సందర్భంగా నాల్గవ సంవత్సరం విద్యార్థులకు "తొలి జీతం నుంచి ఆర్థిక స్వేచ్ఛ వరకు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న డా. కె. రాజేంద్ర ప్రసాద్, SEBI సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ మరియు చీఫ్ వాల్యూ ఆర్థిక విద్యా రిసోర్స్ పర్సన్‌గా విద్యార్థులకు ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించారు. బడ్జెట్ రూపకల్పన, పొదుపు, పెట్టుబడులు, అత్యవసర నిధి, పదవీ విరమణ ప్రణాళిక వంటి అంశాలను వివరించారు. అలాగే, తొలి జీతం నుంచే పొదుపు అలవాట్లను పెంపొందించుకోవడం, సరైన





పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించి, బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించే లక్ష్యంతో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (IIC), BCDE మరియు NDLI క్లబ్‌ల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రగతిలో "డిజిటల్ డిజైన్ యూజింగ్ వెరిలాగ్ ఇన్ వి ఎల్.ఎస్.ఐ" పై మూడు రోజుల వర్క్ షాప్









గండేపల్లి అక్టోబర్ 10 (కదిలించే వార్త):

స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు ఆర్ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి 10 వరకు"డిజిటల్ డిజైన్ యూజింగ్ వెరిలాగ్ ఇన్ వి ఎల్ ఎస్ ఐ" అనే అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించామని కళాశాల చైర్మన్ డా వరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తమ కళాశాల ఇటువంటి ఆధునిక టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారుచేస్తోందని పేర్కొన్నారు.అనంతరం ఆర్ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు వారు వర్క్ షాప్లో భాగంగా విద్యార్థులకు వి ఎల్ ఎస్ ఐ అప్లికేషన్స్, డిజైన్ మోడల్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని అందించారు.అనంతరం వర్క్ షాప్ లో భాగంగా విద్యార్థుల సృజనాత్మకత, సమస్య పరిష్కారం సామర్థ్యాలను పెంపొందిచే లక్ష్యంతో హండ్స్ ఆన్ ప్రాక్టీసు కూడా నిర్వహించి, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేషన్ ప్రధానం అందించామని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. నరేష్ తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం విభాగాధిపతి కె.వి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో వి ఎల్ ఎస్ ఐ రంగంలో ఎదురయ్యే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇటువంటి వర్క్ షాప్ దోహదపడతాయని తెలియచేసారు.ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టి కోఆర్డినేటర్సుగా పి. పుష్పలత వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో 25 ఏళ్ల వ్యాపారుల కల సాకారం

-జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ ఆవిష్కరణచేసిన జ్యోతుల నవీన్

-శాశ్వత పట్టాలకు హామీ ఇచ్చిన యువనేత జ్యోతుల నవీన్

-హర్షం వ్యక్తం చేసిన వ్యాపారస్తులు





జగ్గంపేట అక్టోబర్ 10 (కదిలించే వార్త):

స్థానిక సర్వీస్ రోడ్ లోని ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ నామకరణ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.షాపింగ్ కాంప్లెక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ అధినేత కింతాడ రాజు ఆధ్వర్యంలో శాశ్వతంగా నిలిచిపోయేలా అత్యంత శోభాయమానంగా, ఆకర్షణీయమైన అక్షరాలతో రూపొందించిన నేమ్ బోర్డును కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కింతాడ రాజు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా సొంత షాపు లేక ఎండనకా వాననకా రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటూ ఎన్నో అవస్థలు పడ్డాం. మా బాధను అర్థం చేసుకుని మాకు వ్యాపార సముదాయం ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిన మా అభివృద్ధి ప్రదాత, మా ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి జీవితాంతం రుణపడి ఉంటాం.అంతేకాకుండా ఈరోజు మా కాంప్లెక్స్ ను ప్రారంభించిన యువనేత జ్యోతుల నవీన్ మా అందరికీ శాశ్వత పట్టాలు అందిస్తానని హామీ ఇవ్వడం మాకు ఎంతో భరోసానిచ్చింది.25 ఏళ్ల మా ఎదురుచూపులకు నేడు ఫలితం దక్కింది.ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి, స్థానిక కూటమి నాయకులకు, అధికారులకు మా అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఎస్వీఎన్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి రాష్ట్ర డైరెక్టర్లు కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, అన్నవరం బోర్డు సభ్యులు నాగేంద్ర చౌదరి, నత్తి సదాశివరెడ్డి, పీలా మహేష్, ఎస్ఏ గఫూర్, సాంబత్తుల చంద్రశేఖర్, ఎస్ వి ప్రసాద్, నలమాటి ఆనంద్, కోండ్రోతు శ్రీనుషాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, కూటమి నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి అంటేనే బీసీల పార్టీ అని మరోసారి నిరూపించిన సీఎం చంద్రబాబు..: రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :



వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట వేసింది, రాజ్యాధికారం కల్పించింది ఒక్క తెలుగుదేశం పార్టీనే. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నేత చంద్రబాబు ని, బీసీల బాంధవుడు చంద్రబాబు ని, ఇచ్చిన మాట ప్రకారం కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా, బీసీలకు స్థానిక సంస్థల్లో 34% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నేడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి మరియు ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి, సహకరించిన క్యాబినెట్ మంత్రులందరికీ ఒక బీసీ బిడ్డగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని వాల్మీకి.

ఎన్.హెచ్-42 రహదారిలో బైపాస్ లను, పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేయాలి..

-కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

-ఎన్.హెచ్-42 రహదారిలో ఉరవకొండ నియోజకవర్గ కేంద్రం, కూడేరు, విడపనకల్లు మండలాలు మరియు 15 గ్రామాల పరిధిలో బైపాస్ లను, పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేయాలి

-ఢిల్లీలో కేంద్రమంత్రికి లేఖ అందించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.. సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కేంద్ర మంత్రి..

-అనంతపురం - బళ్ళారి రోడ్డులో ఆయా గ్రామ సరిహద్దులయందు తీవ్ర మలుపులు ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తుండడంతో ప్రత్యేక చొరవ తీసుకుని రహదారిలో బైపాస్ లను, పేవ్డ్ షోల్డర్ లను మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్న మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గం మీదుగా వెళుతున్న ఎన్.హెచ్-42 రహదారిలో బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ (వక్కన పరిచిన బాట)లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ కోరారు. ఈ విషయమై ఢిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కలిసి ఎన్.హెచ్-42 రహదారిలో బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా లేఖను అందించగా, బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అనంతపురం - బళ్ళారి రోడ్డులో ఆయా గ్రామ సరిహద్దులయందు తీవ్ర మలుపులు ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తుండడంతో మంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా చోట్ల బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.హెచ్-42 (ఆంధ్రప్రదేశ్ / కర్ణాటక సరిహద్దు నుండి అనంతపురము సెక్షన్, కి.మీ 4/350 నుండి 75/600 వరకు) రహదారిలో బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. ప్రస్తుతం, ఈ 71.25 కి.మీ పొడవున్న రహదారి అనేక మెరుగువరచని అడ్డ మరియు నిలువు వంపులతో రెండు లేన్ల రహదారిగా ఉందన్నారు. ఇది ఎక్కువ జనాభా గల అనేక పరిపాలనా కేంద్రాలు మరియు నివాస ప్రాంతాల గుండా వెళుతుందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రం, ఉరవకొండ నియోజకవర్గ కేంద్రం, ఉరవకొండ, కూడేరు, విడపనకల్లు మండలాలు మరియు 15 గ్రామాల మీదుగా ఎన్.హెచ్-42 రహదారి వెళుతుందని తెలిపారు. 2010లో ఈ మార్గాన్ని రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా (ఎన్.హెచ్-42) మార్చారన్నారు. ఇది ఎన్.హెచ్-67 పై జోలదరసి (కర్ణాటక) వద్ద ప్రారంభమై, ఊరవకొండ, అనంతపురము, రాప్తాడు, కదిరి, పలమనేరు మరియు కుప్పం గుండా ప్రయాణించి, ఎన్.హెచ్-48 పై కృష్ణగిరి (తమిళనాడు) వద్ద ముగుస్తుందన్నారు. 2015-16లో ఈ మార్గాన్ని పేవ్డ్ షోల్డర్లతో రెండు లేన్లకు విస్తరించారని, అయితే, భౌగోళిక ఆకృతిలో పెద్దగా మెరుగుదలలు లేదా బైపాస్ల నిర్మాణం వంటివి చేపట్టలేదన్నారు. ఈ రహదారి అనేక నివాస ప్రాంతాల గుండా నేరుగా వెళుతూ, పదునైన మలుపులను కలిగి ఉండటం వల్ల, ఇది తీవ్రమైన భద్రతా ప్రమాదంగా మారి, ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య పెరగడానికి దారితీసిందన్నారు. ముఖ్యంగా, ఈ నిర్దిష్ట మార్గంలో మొత్తం 10 ప్రమాదకర ప్రాంతాలను అధికారికంగా గుర్తించారని, ఈ రహదారిలో తక్షణమే ఆయా చోట్ల బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేయాలని మంత్రి పయ్యావుల



కేశవ్ కేంద్ర మంత్రిని కోరారు. ఎన్.హెచ్-42 రహదారిలో బైపాస్ లను మరియు పేవ్డ్ షోల్డర్ లను ఏర్పాటు చేసేందుకు మార్చేందుకు కేంద్రమంత్రి వెంటనే సూత్రపాయంగా అంగీకారం తెలపడం జరిగింది. దీంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి.

అనంతలో ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అక్టోబర్ 17న ప్రారంభం

-ఐపీఎల్ తరహాలో కలర్ డ్రెస్సులతో క్రికెట్ టోర్నీ

-శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం

-టోర్నమెంట్లో మొత్తం 30 ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు

-మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

అనంతపురం జిల్లా లో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్థాపించి జిల్లా ప్రజలకు విద్య వైద్య క్రీడారంగంలో విశేష సేవలు అందించిన శ్రీ విన్సెంట్ ఫెర్రర్ జ్ఞాపకార్థం అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానం నందుఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానం నందు అక్టోబర్ 17వస ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ తెలిపారు. ఈ ఏడాది నిర్వహించడం ద్వారా జిల్లాలో 25వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ టోర్నమెంట్ గా ఉద్యోగస్తులు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని విన్సెంట్ ఫెర్రర్ పేరుమీద 25 సంవత్సరాలుగా ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు నంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మచ్చా రామలింగారెడ్డి తోఆర్గనైజింగ్ సెక్రటరీ కే విజయరాజు సభ్యుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు పీఎల్ తరహాలో ఉద్యోగస్తులకు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ అనంతపురం పేరుతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 డిపార్ట్మెంట్లు ఉద్యోగస్తులు క్రికెట్ పట్ల ఆసక్తితో ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని కేవలం సెలవు దినాల్లో మాత్రమే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందనీయమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు మొదటి మ్యాచ్ ఈనెల 17వ తారీఖున ప్రారంభిస్తామని 18వ తారీఖున కూడా పోటీలు ఆర్డిటి స్టేడియం నందు జరుగుతాయని మచ్చ రామలింగారెడ్డి వివరించారు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో గల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చు. పాల్గొనే ఉద్యోగస్తులకు కలర్ టీ షర్ట్ లు అందజేయడం జరుగుతుందని,మచ్చ రామలింగారెడ్డి తెలిపారు కె. విజయ రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ . సెల్ ఫోన్ నెంబర్ 9490062555 ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ . ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్



ప్రభుత్వమిచ్చే సంక్షేమ పథకాలను క్రైస్తవులు, పాస్టర్లు సద్వినియోగం చేసుకోండి.

-హోలీ ఫైర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశం ఈటె స్వామిదాసు

-టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

అనంతపురం జిల్లా హోలీ ఫైర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం హోసింగ్ బోర్డు లొ ఏస్కోల్ చర్చ్ లొ శనివారం పాస్టర్ ఇస్సాకు ప్రార్ధన తో ప్రారంభించారు. దైవ సేవకులు పాటలు పాడి దేవుని స్తుతించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుపడతారన్నారు. క్రైస్తవుల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. 2014 - 19 సంవత్సర కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుంటూరు విజయవాడ మధ్యన రెండు ఎకరాల స్థలం ఇచ్చి క్రిస్టియన్ భవనం కోసం 15 కోట్లు నిధులు కేటాయించరన్నారు. క్రిస్మస్ పండుగ రోజున క్రిస్మస్ హై టీ ప్రోగ్రాం కి గతంలో జగన్మోహన్ రెడ్డి 30 వేలు ఇచ్చే వారిని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు లక్ష ల రూపాయలు పెంచరన్నారు. దీన్నిబట్టి క్రైస్తవుల పట్ల ప్రేమ ఎవరికి ఉన్నదో అర్థమవుతుందన్నారు. క్రైస్తవుల కోసం పాస్టర్స్ కోసం ఈ బడ్జెట్ లో 150 కోట్లు పెట్టడం జరిగిందన్నారు. ఈ నెలలో సబ్సిడీ లోన్స్ ఆన్లైన్ ప్రారంభమవుతాయని అన్నారు. క్రైస్తవులు జెరూసలేమి యాత్ర వెళ్లే వారికి 60 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని అన్నారు. చర్చి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సంక్షేమ పథకాలన్నీ క్రైస్తవులు,పాస్టర్స్ సద్వినిచేసుకోవాల్సిందిగా ఈటె స్వామిదాసు కోరారు. ఈ కార్యక్రమంలో హోలీ ఫైర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫెడ్రిక్ బాబు, సెక్రటరీ జెమ్స్ రవికుమార్, ట్రెజరర్ వై భాస్కర్, జాయింట్ సెక్రటరీ వెంకటరమణయ్య, ఈసీ మెంబర్లు జోసఫ్, మనోహర్, విజయ్ కుమార్, ఎలీషా, శంకర్ రెడ్డి, ఏలిజబెత్ మరియు అసోసియేషన్ పాస్టర్లు పాల్గొన్నారు.





Tirumala: తిరుమల ముస్తాబు

-బ్రహ్మోత్సవ అలంకరణలో తిరుమల

అక్టోబర్ 10 (కదిలించే వార్త) :

హృదయాలను హత్తుకునే పుష్ప, విద్యుత్ అలంకరణలతో తిరుమల క్షేత్రం నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణల్లో స్వల్ప మార్పులు చేర్పులు చేశారు. జీఎన్సీ టోల్గేట్ నుంచి శ్రీవారి సన్నిధి వరకు చేసిన అలంకరణలు భక్తుల మనసుదోచుతున్నాయి. వివిధ రంగులతో కూడిన సువాసన వెదజల్లె పుష్పాలను అలంకరణకు వినియోగిస్తున్నారు. శ్రీవారి ఆలయం లోపల 6 టన్నులు, వెలుపల అలంకరణలకు మరో ఆరు టన్నుల పుష్పాలు వాడుతున్నారు.దాదాపు లక్ష కట్ఫవర్స్ను ధ్వజస్తంభం, బలిపీఠానికి ఆదివారం సాయంత్రంలోగా లంకరించనున్నారు.రంగురంగుల లైట్లతో స్వామి కొండ కళకళలాడుతోంది. శనివారం సాయంత్రం వీటి పనితీరును అధికారులు పరిశీలించి చిన్నపాటి మార్పులు చేశారు.

-తిరుమల ఘాట్రోడ్లలో సెల్ఫోన్ సిగ్నల్స్ టెస్టింగ్

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఇటీవల పలు ప్రాంతాల్లో సెల్ఫోన్ నూతన టవర్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అటవీ ప్రాంతం కావడంతో ఘాట్రోడ్లలో ప్రయాణ సమయంలో కాలినడకన వచ్చే సమయాల్లో సెల్ఫోన్ సిగ్నల్స్ అందక భక్తులు ఇబ్బందిపడుతున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టిసారించిన టీటీడీ అధికారులు వివిధ సెల్ఫోన్ నెట్వర్క్ ప్రొవైడర్లతో సమీక్షలు నిర్వహించి అవసరమైన ప్రదేశాల్లో నూతన టవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుమల మొదటి, రెండవ ఘాట్రోడ్లతో పాటు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడకమార్గాలతో కలిపి దాదాపు ఏడు ప్రాంతాల్లో నూతన టవర్లను ఏర్పాటు చేశారు. వీటిలో సిగ్నల్స్కు సంబంధించిన యంత్రాల అమరిక పూర్తికావడంతో శనివారం ఘాట్రోడ్లలో, కాలినడన మార్గాల్లో సెల్ఫోన్ సిగ్నల్స్ను టెస్ట్ చేశారు. గుర్తించిన లోటుపాట్లను రికార్డు చేసి మరోవారం పదిరోజుల్లో సరిచేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు.



త్వరలో అందుబాటులోకి రైతు బజారు రైతుబజారు

-అద్దె ఖరారుపై ఉన్నతాధికారులకు నివేదిక

-అనుమతి రాగానే దుకాణాల కేటాయింపు

-72 స్టాళ్లు సిద్ధం

- తీరనున్న రైతులు, చిరు వ్యాపారుల కష్టాలు

అక్టోబర్ 10 (కదిలించే వార్త) :

నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్న స్థానిక రైతు బజారులో మరికొద్ది రోజుల్లో కార్యకలాపాలు ప్రారంభంకానున్నాయి. రూ. 3 కోట్ల వ్యయంతో కూటమి ప్రభుత్వం నిర్మించిన ఈ రైతు బజారును గత నెలలో ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. కార్యకలాపాలకు పూర్తిస్థాయిలో సిద్ధమైన ఈ రైతు బజారులో దుకాణాల కేటాయింపు ప్రక్రియ మిగిలి ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభమై, వైసీపీ ఐదేళ్ల పాలనలో అసంపూర్తిగా నిలిచిపోయిన పట్టణంలోని రైతు బజారు తిరిగి కూటమి పాలనలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చొరవతో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నియోజకవర్గ కేంద్రంలో రైతులు, చిరు వ్యాపారులు కూరగాయలు విక్రయించేందుకు వీలులేక రోడ్డు వక్కనే ఎండకు ఎండి, వానకు తడిసి వ్యాపారాలు చేసుకోవలసిన దుస్థితి ఉంది. రైతు బజారు లేకపోవడంతో చోడవరం పరిసర గ్రామాలకు చెందిన కూరగాయల రైతులు, చిరువ్యాపారులు స్థానిక ఆంధ్రాబ్యాంకు, ప్రేమసమాజం రోడ్డుతో పాటు లక్ష్మీపురం రోడ్డు, ప్రభుత్వ కాలేజీ, కొత్తూరు జంక్షన్లలో విక్రయాలు సాగిస్తున్నారు. రహదారులపై దుకాణాలతో పట్టణంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతూనే ఉన్నాయి. కాగా రైతు బజారులో దుకాణాల కేటాయింపు అనంతరం ఇక్కడే రైతులు, చిరువ్యాపారులు తమ వ్యాపారాలు ప్రారంభించడానికి పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఎవరు అడ్డొచ్చినా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం

-బీసీల ఎదగకూడదన్నదే వైసీపీ ప్రధాన లక్ష్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

-అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మీడియా సమావేశం

-మహిళ స్థల వివాదంలోకి తనను లాగడం పై దగ్గుపాటి ఆగ్రహం

-ఇదంతా మా పార్టీ కోవర్టులు, వైసీపీ వారి పనే

-నిద్రలో కూడా వారికి దగ్గుపాటినే గుర్తొస్తున్నాడు

-నగరంలో 62కి 62స్థానాలు గెలుస్తామన్న దగ్గుపాటి

-మేయర్ అభ్యర్థిని నిర్ణయించేది అధిష్టానమేన్న ఎమ్మెల్యే

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

ఎవరు అడ్డుకున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, క్లస్టర్ ఇంచార్జ్ వన్నురప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, బీసీలకు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ.. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిన ద్రోహాన్ని వివరించారు. బీసీలకు మొదటి నుంచి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. గతంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచిన ఘనత టీడీపీదేనన్నారు. ఆరోజు ఎన్టీఆర్ గారు.. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అనేక మంది బీసీ నేతలకు ఉన్నత పదవులు దక్కాయన్నారు. బీసీలకు మొదటి నుంచి ద్రోహం చేసింది వైసీపీనేనని.. కేవలం అధికారం తన వర్గానికే ఉండాలనేది జగన్ ఆలోచనన్నారు. గతంలో శంకర్ నారాయణ లాంటి వారు మంత్రిగా ఉన్నప్పటికీ, వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా జగన్ రెడ్డి అణచివేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు రాకుండా హైకోర్టులో, ఆపై సుప్రీం కోర్టులో జగన్ మోకాలడ్డారని ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదగకూడదన్నదే జగన్ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులకు కనీసం ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా దక్కలేదన్నారు. జగన్ కేవలం ముగ్గురిని మాత్రమే దగ్గర పెట్టుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను పూర్తిగా దూరం పెట్టారన్నారు.

-రైజింగ్ రాయలసీమగా మన ప్రాంతం దూసుకుపోతోంది

రాయలసీమ ప్రాంతాన్ని రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా మార్చబోతున్నామని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 40వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం మరియు పీపీపీ (PPP) మోడల్‌లో మరో 60వేల కోట్లు తీసుకురావడం జరుగుతోందన్నారు. మదనపల్లిలో రిలయన్స్ భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మక హార్టీకల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఒక్క డ్రిప్ లేదా స్ప్రింక్లర్ కూడా ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 300 కోట్లతో డ్రిప్పులు, స్ప్రింకర్లను రైతులకు అందించామన్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రసిద్ధ రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ ఫ్యాక్టరీని



తీసుకొచ్చామన్నారు. అలాగే వేల కోట్ల పెట్టుబడులతో విండ్, సోలార్ పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయన్నారు. పుట్టపర్తికి యుద్ధ విమానాలు తయారు చేసే డిఫెన్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. అనంతపురం జిల్లాలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నారన్నారు. గతంలో సీఎం చంద్రబాబు కియా మోటార్స్ తెచ్చి 50వేల మందికి ఉద్యోగ,ఉపాధి కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

-సంక్షేమ పథకాల్లో పోటీ లేదు

ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ఏకంగా రూ. 10,400 కోట్లు జమ చేశారన్నారు. రెండవ విడుత కూడా త్వరలోనే విడుదల చేస్తారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించగా, ఇప్పటివరకు 10 కోట్ల ప్రయాణాలు విజయవంతంగా జరిగాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులు, వికలాంగులకు భారీగా పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్ల సేవ, చేనేత కార్మికులకు విద్యుత్ సబ్సిడీ మరియు నేతన్న సేవ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. జగన్ గతంలో అన్న క్యాంటీన్లను మూసివేసి పైశాచిక ఆనందం పొందారని విమర్శలు చేశారు. మా ప్రభుత్వం వచ్చాక పేదల ఆకలి తీర్చడానికి 275 అన్న క్యాంటీన్లను మళ్లీ తెరిపించి.. 5రూపాయలకే 3పూటల భోజనం అందిస్తున్నామన్నారు.

-అనంతలో రెండేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2వేలకోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఈ రెండేళ్లలో చేశామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మౌలిక వసతుల కోసం రూ. 300 కోట్లు ఖర్చు చేశామని... మేము చేసిన అభివృద్ధి వల్లే నేడు రాంనగర్ ప్రాంతంలో సెంట్ భూమి విలువ రూ. 20 లక్షల నుండి రూ. 40 లక్షలకు చేరిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్ పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శలు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్తను పూర్తి స్థాయిలో తొలగించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగిలిన 25 శాతం పనులను రాబోయే రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. వచ్చే మూడు నెలల్లో ఇక్కడ సరికొత్త 'ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్' తీసుకురాబోతున్నామని.. మిగిలిన స్థలంలో ప్రజల కోసం అందమైన పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. గత నెలలోనే అమృత్-2 ద్వారా రూ. 107 కోట్లతో నియోజకవర్గంలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేయబోతున్నామని.. రూ. 50 కోట్లతో నగరంలో పార్కులు, డ్రైన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. వీటితో పాటు అదనంగా మరో రూ. 160 కోట్లతో అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థను నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

-నాపై జరుగుతున్న కుట్రలు, దుష్ప్రచారాలపై వెనకడుగు వేసేది లేదు

గత రెండేళ్లుగా తనపై కుట్రలు, బురదజల్లే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని.. ఎమ్మెల్యే



దగ్గుపాటి ప్రసాద్ గారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ఉనికి కోసం కొందరు నిరుద్యోగ నాయకులు, వైఎస్ఆర్సీపీ నేతలతో చేతులు కలిపి నాపై కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కర్నూలుకు చెందిన ఒక మహిళ వ్యక్తిగత స్థల వివాదాన్ని మంత్రి టి.జి. భరత్ గారు నా దృష్టికి తీసుకురాగా, నేను తక్షణమే స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించాలని కోరానన్నారు. ఆమె ఆగస్టులో ఒక వ్యక్తికి స్థలం విక్రయించగా, సెప్టెంబర్ 29 నాటికి రిజిస్ట్రేషన్ కావాల్సి ఉందన్నారు. అయితే ఈ ప్రక్రియ కాస్త ఆలస్యం కావడంతో మా పార్టీలోని కొందరు కోవర్టులు ఆమెను రెచ్చగొట్టారన్నారు. సదరు మహిళను కర్నూలు నుండి అనంతపురం తీసుకొచ్చి.. ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేస్తే పని త్వరగా అవుతుందని పూర్తిగా స్క్రిప్ట్ ఇచ్చి మోటివేట్ చేశారన్నారు. దీని వెనుక మా పార్టీలోని కొందరు కోవర్టులతో పాటు వైసీపీ నాయకులు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ వివాదానికి ఇప్పటికే పూర్తి పరిష్కారం లభించిందని..శుక్రవారమే ఆ మహిళకు సదరు స్థలం రిజిస్ట్రేషన్ కూడా చేయించారన్నారు. లీకైనట్లు చెప్తున్న ఆడియోలో ఎలాంటి అభ్యంతరకర విషయాలు లేవని పైగా నన్నిఏదో విషయంలో ఇరికించాలనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. నా ఎదుగుదలను, నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేకనే ఈ చిల్లర రాజకీయాలకు తెరలేపారని మండిపడ్డారు. ఈ మొత్తం విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని.. ఇందులో ఎవరున్నా చర్యలు తప్పవన్నారు. గత రెండేళ్లుగా నాపై బురద జల్లాలని చూస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహా కొందరు రాజకీయ నిరుద్యోగులు ఇప్పటికైనా ఇలాంటివి మానుకోవాలన్నారు. రాజకీయంగా ఉనికి కోల్పోతూ, రాత్రి నిద్రలో కూడా నన్నే కలవరిస్తున్నారన్నారు. రుద్రంపేటలోని ఎస్సీల స్థల వివాదాన్ని, అలాగే వైసీపీకి చెందిన బీసీ వ్యక్తి మరియు మైనార్టీ మహిళకు సంబంధించిన అస్రా ఆసుపత్రి వివాదాన్ని కూడా నాకే ఆపాదించి దుష్ప్రచారం చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. నాకు దగ్గరగా ఉన్న వారిని ఏదో విధంగా దూరం చేస్తున్నారని.. అందులో భాగంగానే సుధాకర్ యాదవ్‌ను, అలాగే నా పక్కన ఉన్న వాళ్లను కావాలనే వివాదాల్లోకి లాగి నన్ను ఒంటరిని చేయాలని కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలకు నేను భయపడే ప్రసక్తే లేదన్నారు. నాకు ప్రజలతో పాటు పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల అండ ఉన్నంత వరకు ఏవరూ ఏమీ చేయలేరన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 62కి 62 స్థానాలను గెలుచుకుని తీరుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల అంశంపై స్పష్టత వచ్చిన తర్వాత మేయర్ అభ్యర్థిపై స్పష్టత వస్తుందన్నారు. అధిష్టానం మేయర్ అభ్యర్థిగా ఒక సామాన్య కార్యకర్తకి ఇచ్చిన వారి గెలుపు కోసం పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా మహేశ్వర పూజ

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా అరుణాచలంలో మహేశ్వర పూజ

సాధువులకు వస్త్ర వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు











అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 10 :

గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అరుణాచలంలో సద్గురు చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఆధ్వర్యంలో ఈరోజు సాధువులకు పూజా కార్యక్రమం నిర్వహించి అన్నప్రసాదాన్ని దక్షిణతో కూడిన వసరదానాన్ని నిర్వహించామనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి నంతపూర్ కు చెందిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి అధికారి శ్రీ బాల రంగయ్య మరియు వారి అల్లుడు రవితేజ 10362 మరి కొంతమంది దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే ప్రతి పౌర్ణమి కు మహేశ్వర పూజ గిరి ప్రదక్షణ భక్తులకు ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ఎన్నికల వేళ జిల్లా వ్యాప్తంగా పోలీసు అప్రమత్తం

-సమస్యాత్మక గ్రామాల్లో గస్తీ తీవ్రతరం.. గ్రామసభల నిర్వహణ



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 10 :



రాబోయే ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు అప్రమత్త మయ్యారు. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రధాన ప్రాంతాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్, గస్తీ తీవ్రతరం చేశారు.ఈ సందర్భంగా వలు గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, గ్రామసభలు నిర్వహించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే యత్నాలు చేసినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని గ్రామసభల్లో కోరారు.

తాడిపత్రిలో 'ఆపరేషన్ వజ్ర ప్రహార్' విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్


-10 ద్విచక్ర వాహనాలు ,1 ట్రాక్టర్... 31 మద్యం సీసాలు స్వాధీనం... ఒకరి అరెస్ట్


అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 10 :



జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు తాడిపత్రిలో 'ఆపరేషన్ వజ్ర ప్రహార్' లో భాగంగా శనివారం ముమ్మర కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 249 మంది పోలీస్ సిబ్బంది, ఇన్స్పెక్టర్లు (Inspectors) మరియు సబ్-ఇన్స్పెక్టర్ల (SIs) పర్యవేక్షణలో పాల్గొని విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీలు మరియు స్వాధీనం చేసుకున్న వస్తువుల (Seizures) వివరాలు: తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి : ప్రాంతాలు : టైలర్స్ కాలనీ, నందలపాడు. తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పరిధి : ఇగుడూరు, గంగాదేవిపల్లి, వెంకటరెడ్డిపల్లి, బోడాయిపల్లి, ఆలూరు గ్రామాలు. తనిఖీల వివరాలు ఉ స్వాధీనం చేసుకున్నవి : మొత్తం తనిఖీ చేసిన ఇళ్లు : 90 విచారించిన వ్యక్తులు : 140 సిబ్బంది భాగస్వామ్యం : 249 మంది సీజ్ చేసిన వాహనాలు : 10 ద్విచక్ర వాహనాలు, 1 ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు : 31 అడ్మిరల్ 180 ఎం.ఎల్. బాటిల్స్ అరెస్టయిన వ్యక్తులు : ఒకరు సామాజిక శాంతిభద్రతల పరిరక్షణ మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో





-మహాలయ పితృపక్ష అమావాస్య

-ఘనంగా మహా అన్న సమారాధన

జగ్గంపేట,అక్టోబర్ 10 (కదిలించే వార్త) :

స్థానిక వాకర్స్ హెల్త్ క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా మహాలయ పితృ పక్ష అమావాస్యను పురస్కరించుకుని పితృదేవతల సంతృప్తి కొరకు మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న ఈ కార్యక్రమం ఈ ఏడాదితో ఆరవ సంవత్సరానికి చేరుకుంది.ఈ కార్యక్రమాన్ని వాకర్స్ హెల్త్ క్లబ్ వ్యవస్థాపకులు కొత్తకొండ బాబు, జగ్గంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, వాకర్స్ హెల్త్ క్లబ్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మించిన దానం లేదనే సదుద్దేశంతో వందలాది మంది నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. సేవే లక్ష్యంగా 25 ఏళ్లుగా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అతిథులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పొట్టి రాజేష్, కార్యదర్శి మానేపల్లి సతీష్, నిట్టాల శ్రీనివాస్, పూర్వ జిల్లా గవర్నర్ సమిట్ సాయిరామ్, బి వెంకటేష్ రెడ్డి, బుద్ధాజీ, బొండా వీర సత్య, వేట్సా నాగ సత్య, బొండా శ్రీరామ్, కొత్త నాగ పండు, ఎం బంగ్రరాజు, వి రాధాకృష్ణారావు, కర్రి సత్యనారాయణ, పుర్రే సూరన్న, ఎం సురేష్, రెడ్డి సుబ్బారాయుడు, మల్లేశ్వరరావు, పి జోగిరాజు, బి అప్పలరాజు, మాతంశెట్టి శ్రీను తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710